అనుదినం జనస్వరం
ఖమ్మం-భద్రాద్రి కొత్తగూడెం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
పేజీలు : 8
అక్టోబర్ 27, 2023





నవతెలంగాణ
ఖమ్మం
శుక్రవారం | అక్టోబర్ 27 2023 | www.navatelangana.com

భూమి పుత్రుడికి.. బూతు పురాణంకు యుద్ధం

బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ

నవతెలంగాణ - ఖమ్మంకార్పొరేషన్



"నేను ఖమ్మం భూమి పుత్రుడను.. నేడు భూమి పుత్రుడికి బూతు పురాణం వ్యక్తికి మధ్య యుద్ధం జరగబోతుంది" అని బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం అసెంబ్లీ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో త్రీ టౌన్ ప్రాంతంలోని స్థానిక 29వ డివిజన్ సుందరయ్య నగర్‌లో గ్రానైట్ సంఘం జిల్లా నాయకుడు పారా నాగేశ్వరరావు అధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కూరకుల నాగభూషణం, యర్రా అప్పారావు, రుద్రగాని ఉపేందర్, ముక్కాల రాజేష్, పారా ఉదయ్, జాబిశెట్టి శ్రీనివాస్, త్రీ టౌన్ ఇన్‌ఛార్జి టీవీ బాబు, పల్లి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

'పొంగులేటి' అనుచరుడి ఇంట్లో తనిఖీ

నవతెలంగాణ - కల్లూరు

ఎన్నికలకు సంబంధించిన గిఫ్ట్ ప్యాకింగ్‌లు ఉన్నాయంటూ సమాచారం రావడంతో నోడల్ ఆఫీసర్ బి.రవికుమార్ ఆధ్వర్యంలో బుధవారం అర్ధరాత్రి కాంగ్రెస్ నాయకులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అనుచరుడు కాటేపల్లి కిరణ్ ఇంట్లో తనిఖీలు నిర్వహించారు. పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన సందర్భంగా, వారి కుమార్తె వివాహ సందర్భంగా, ప్రజలకు ఇచ్చిన కానుకలు మాత్రమే ఉండటంతో వాటికి... ఎన్నికలకు ఎలాంటి సంబంధమూ లేదని నిర్ధారణ చేసుకొని అధికారులు అక్కడి నుంచి వెళ్లియారు.

భట్టి గెలుపే లక్ష్యంగా గడపగడపకూ కాంగ్రెస్

నవ తెలంగాణ- మధిర



మధిర పట్టణం ఎన్జీవోస్ కాలనీలో మార్నింగ్ వాక్‌లో భాగంగా మధిర నియోజకవర్గ శాసనసభ్యులు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్కకి ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని మల్లు భట్టి విక్రమార్క తనయుడు మల్లు సూర్య విక్రమాదిత్య గడపగడపకు తిరుగుతూ ప్రజలను ఓటు అభ్యర్థించారు. ఈ ప్రచారంలో డివిజన్ కమిటీ అధ్యక్షులు షేక్ బాజీ, షేక్ గౌసుద్దీన్ (షన్ను) మరియు వివిధ హోదాలలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను గెలిపించండి : విజయబాయి

నవతెలంగాణ-కారేపల్లి



కష్టజీవుల కష్టానికి గుర్తింపు ఇచ్చి పేదల జీవితాల్లో వెలుగు నింపేది కాంగ్రెస్ మాత్రమేనని కాంగ్రెస్ వైరా నియోజవర్గ నాయకురాలు బానోత్ విజయబాయి అన్నారు. కారేపల్లి మండలం మాధారం, గోవింద్‌తండా గ్రామాల్లో బానోత్ విజయబాయి పర్యటించారు. మాధారం డోలమైట్ మైన్స్ ఉద్యోగులు, ఐఎన్‌టీయూసీ నాయకులతో సమావేశమైనారు. కార్యక్రమంలో మధారం సర్పంచ్ అజ్మీర నరేష్‌కుమార్, వీఎస్‌పీ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు శ్రీరాములు, కాంగ్రెస్ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు పాల్గొన్నారు

సబ్‌ప్లాన్ చట్టాన్ని అమలు చేయాలి : వ్యకాస

నవతెలంగాణ- మధిర



నిధులు కేటాయించి ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్4న చేపట్టిన చలో ఢిల్లీ కార్యక్రమానికి సంబంధించి మధిరలో కరపత్రాలను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వ్యకాస జిల్లా నాయకులు తేలప్రోలు రాధాకృష్ణ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న దాడులను, మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం అమలు చేయాలని, ఉపాధి హామీ చట్టాలను పట్టణాలలో అమలు చేయాలని, రోజు కనీస వేతనం 600 ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు రడపంగి జయ ప్రసాద్, ఆర్ స్వామీ, బి.చింటూ, ప్రభాకర్, శ్రీనివాసరావు, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

అథ్లెటిక్స్ మీట్‌లో కేయండిసి విద్యార్థికి మూడు పతకాలు

నవతెలంగాణ- ఖమ్మం



నగరంలోని కవిత మెమోరియల్ డిగ్రీ కాలేజీకు చెందిన ఏ.గౌతమ్ ఇటీవల వరంగల్‌లో జరిగిన సౌత్ జోన్ జాతీయస్థాయి అథ్లెటిక్స్ మీట్‌లో 100 మీటర్ల పరుగులో రజత పతకం దక్కించుకోగా 200 మీటర్ల పరుగులో కాంస్య పతకం సాధించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని కళాశాల కరస్పాండెంట్ అండ్ సెక్రటరీ కోట అప్పిరెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ కెవి రమణ, పిడి జే.ఉపేందర్, అధ్యాపకురాలు కల్పనలు అభినందనలు తెలిపారు.

బీటెక్ ఫస్టియర్ ఫలితాల్లో 'సాయిస్ఫూర్తి' విద్యార్థుల ప్రతిభ

అభినందనలు తెలిపిన ఎంపీ డాక్టర్ బండి

నవతెలంగాణ-సత్తుపల్లి



జేఎన్‌టీయూహెచ్ గురువారం విడుదల చేసిన బీటెక్ మొదటి సంవత్సరం పరీక్షా ఫలితాల్లో సత్తుపల్లి మండలం గంగారం సాయిస్ఫూర్తి ఇంజినీరింగ్ విద్యార్థులు అత్యంత ప్రతిభను కనబర్చి ఉత్తమ ఎస్‌జీపీఏ సాధించి జిల్లాలో అగ్రగామిగా నిలిచారు. ఈఈఈ విభాగంలో ఎస్కే రహమత్ 9.3/10ఎస్‌జీపీఏ, కనపర్తి గోపీచంద్ 8.75/10, మండలోజు మేఘన 8.6/10 ఎస్‌జీపీఏ సాధించారు. ఈసీఈ విభాగంలో చిలకమర్తి సత్యహర్షిత 9.15/10 ఎస్‌జీపీఏ, నల్లపు శ్రీదివ్య 8.9/10, తొర్లపాటి రమ్య 8.7/10, సీఎస్‌ఈ విభాగంలో తడికమళ్ల పుష్పలత 9.50/10, నాగళ్ల ఇందు 9.48/10, పాలెం హరికీర్తి 9.28/10, కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ అండ్ ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ అండ్ మిషిన్ లెర్నింగ్ విభాగంలో చిరుమామిళ్ల వర్షిణి 9.5/10, నారాయణవరపు తేజశ్రీ 8.65/10, అడపా భరణి 8.55/10 చొప్పున బ్రాంచీల వారీగా ఉత్తమ ఎస్‌జీపీఏ సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ పుట్టూరి శేషారత్నకుమారి తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఉద్దేశించి కళాశాల చైర్మెన్, ఎంపీ డాక్టర్ బండి పార్థసారధిరెడ్డి, విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి అన్విద వర్చువల్‌గా మాట్లాడారు. అధ్యాపకులు, తల్లిదండ్రులు, విద్యార్థుల కృషి అభినందనీయమన్నారు. ప్రిన్సిపాల్ శేషారత్నకుమారి మాట్లాడుతూ జేఎన్‌టీయూహెచ్ పరిధిలో మంచి అకడమిక్ ఎక్సలెన్స్‌ను సాధించే అతికొద్ది కళాశాలల్లో సాయిస్ఫూర్తి కళాశాల ఉండటం గర్వకారణమన్నారు. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ దాసరి ప్రభాకరరెడ్డి, కళాశాల చీఫ్ కౌన్సెలర్ కేవీ జవహర్‌బాబు, వివిధ విభాగాధిపతులు కోట రామకృష్ణప్రసాద్, డాక్టర్ పాముల శేఖరబాబు, షేక్ యాకూబ్, అడబాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమావేశ కరపత్ర ఆవిష్కరణ

నవతెలంగాణ- ఖమ్మం

నగరంలోని ఉమ్మడి ఖమ్మం జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమావేశ కరపత్రాలు ఆవిష్కరించారు. ఈసందర్భంగా డాక్టర్ కేవీ కృష్ణారావు, డాక్టర్ గోపగాని శంకర్రావు, అర్వపల్లి విద్యాసాగర్, గొంతేటి వీరభద్రం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడం కోసం సమావేశం జరుపబోతున్నామని, నవంబర్ 1వ తేదీన ఖమ్మంలోని ఒయాసిస్ ఫంక్షన్ హాల్‌లో సమావేశం నిర్వహిస్తున్నామని, ఈ సమావేశానికి ముఖ్య అతిథులు మాజీ మంత్రి ఖమ్మం అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ శాసనసభాపక్ష నాయకులు మధిర అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్క, మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో ఉద్యమకారులు దాసరి శ్రీనివాస్, షేక్ మస్తాన్, దావా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కంటి చూపు ప్రసాదించిన లయన్స్ క్లబ్

నవతెలంగాణ-కొణిజర్ల

వైరా పట్టణంలోని లయన్స్ క్లబ్ వైద్యులు కంటిచూపు కోల్పోయిన ఓ అభాగ్యుడికి కంటి చూపు ప్రసాదించి మానవత్వం చాటుకున్నారు. మండల పరిధిలోని సింగరాయపాలెం గ్రామానికి ఊయ్యల వీరస్వామికి రెండు కళ్లు కనిపించకపోవడంతో వీరస్వామి కుమారుడు స్థానిక నవతెలంగాణ విలేకరి, పోస్టల్ ఉద్యోగికి విషయాన్ని తెలియజేయడంతో లయన్స్ క్లబ్ నిర్వాహకులతో మాట్లాడి ఉచితంగా ఆపరేషన్ చేయాలని కోరడంతో అంగీకరించిన వైద్యులు బుధవారం ఉచితంగా ఆపరేషన్ చేసి గురువారం ఉదయం డిశ్చార్జి చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ చైర్మన్ కాపా మురళీకృష్ణ, కంటి వైద్యులు శ్యాంబాబ్ మాట్లాడుతూ వీరస్వామికి ఆపరేషన్ విజయవంతం అయిందని తెలిపారు.

కాంగ్రెస్ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-వైరా

ఎన్నికలు ముగిసేంత వరకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిలిపి వేయాలని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసినందుకు నిరసనగా గురువారం వైరా నియోజకవర్గ కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కట్టా కృష్ణార్జునరావు, మాదినేని సునీత, ప్రసాద్, వనమా విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

కారేపల్లి : కారేపల్లిలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గురువారం కాంగ్రెస్ దిష్టి బొమ్మను దహనం చేశారు. బీఆర్ఎస్ కార్యాలయం నుండి ర్యాలీగా బస్టాండ్ సెంటర్‌కు చేరుకొని కాంగ్రెస్ రాక్షసి బొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పెద్దబోయిన ఉమాశంకర్, జడ్పీటీసీ వాంకుడోత్ జగన్, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లను కలిసిన తుమ్మల

నవతెలంగాణ- ఖమ్మం

నగరంలోని 43వ డివిజన్‌లో శ్రీ రక్షా హాస్పిటల్ అధినేత గోంగూర వెంకటేశ్వర్లు ఇంటికి మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తుమ్మల నాగేశ్వరరావు మా ఇంటికి వచ్చి మమ్మల్ని కలవడం చాలా ఆనందంగా ఉందన్నారు.

బండి రంగయ్యకు ఎంపీ నామ నివాళి

నవతెలంగాణ-వైరా

మండలంలోని తాటిపూడి గ్రామానికి చెందిన రిటైర్డ్ విఆర్‌వో, టీడీపి నాయకులు బండి రంగయ్య (90) వృద్ధాప్యంతో బుధవారం రాత్రి మరణించారు. ఆయన మరణ వార్త తెలుసుకున్న ఖమ్మం పార్లమెంటు సభ్యులు నామా నాగేశ్వరరావు గురువారం తాటిపూడి వచ్చి బండి రంగయ్య భౌతిక కాయానికి నివాళులర్పించారు. ఆయన వెంట గ్రామ సర్పంచ్ బట్టా భద్రయ్య, వైరా సొసైటీ మాజీ చైర్మన్ తాతా రంగారావు, యాతాకుల భాస్కరరావు, బండి గోపాలకృష్ణ, వేల్పుల నారాయణ, గ్రామ ఉప సర్పంచ్ సత్యానందం, దాసరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

జేవీఆర్-ఓసీలో వార్షిక రక్షణ పక్షోత్సవాలు

నవతెలంగాణ-సత్తుపల్లి

రక్షణ చర్యలు చేపడుతూ ఎలాంటి ప్రమాదాలు జరక్కుండా ఉత్పత్తిని సాధించడం ద్వారా ఉద్యోగుల కుటుంబాల జీవనం ఆనందమయంగా సాగుతుందని సింగరేణి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం షాలేంరాజు అన్నారు. స్థానిక జేవీఆర్ఓసీలో గురువారం 54వ రక్షణ పక్షోత్సవాలు పీవో వెంకటాచారి ఆధ్వర్యంలో జరిగాయి. ఈ ఉత్సవాల్లో జీఎంలు షాలేంరాజు, సురేష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. రక్షణ పతాకాన్ని ఎగురవేసి ఉద్యోగులతో రక్షణ ప్రతిజ్ఞ చేయించారు. రక్షణ పక్షోత్సవాల సందర్భంగా ఉద్యోగులకు నిర్వహించిన పరీక్షల్లో గెలుపొందినవారికి బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఎస్టేట్స్ జీఎం ఎంసురేష్, వివిధ విభాగాల సింగరేణి అధికారులు కుమారస్వామి, జీవీ కోటిరెడ్డి, శ్యాంసుందర్, కేసగాని వేలాద్రి, బి.దేశాయ్, సునీల్‌కుమార్, లింకన్ రాకేష్, మునేశ్వరరావు, ఉదయభాను, శర్మ, నరసింహారావు, లక్ష్మణమూర్తి, దుర్గాప్రసాద్, రామదాసు, దేవదాసు, జేవీఆర్ఓసీ రక్షణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బ్యాంకు ఖాతాను ఎన్‌పీసీఐకి లింక్ చేయాలి

జిల్లా వ్యవసాయాధికారి విజయనిర్మల

నవతెలంగాణ-ఖమ్మంరూరల్



పీఎం కిసాన్ నగదు జమ కోసం అన్నదాతలు తమ బ్యాంకు ఖాతాను ఎన్‌పిసిఐ (నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా)కి లింక్ చేయాలని జిల్లా వ్యవసాయాధికారి విజయనిర్మల అన్నారు. మండల పరిధిలోని కాచిరాజుగూడెం, ముత్తగూడెం గ్రామాల్లో రైతులకు గురువారం పోస్టాఫీసులో ఖాతాలను ప్రారంభించి ఎన్‌పిసిఐకి లింక్ చేయించారు. ఈ సందర్భంగా విజయనిర్మల మాట్లాడారు. పీఎం కిసాన్ నగదు కోసం రైతులు తమ బ్యాంకు ఖాతా, పోస్టాఫీసు ఖాతాను తప్పనిసరిగా ఆధార్‌తో పాటుగా ఎన్ పిసిఐకి లింక్ చేయాలన్నారు. లింక్ చేయకపోతే పీఎం కిసాన్ నగదు జమకాదన్నారు. కార్యక్రమంలో ఏడీఏ విజయచంద్ర, ఏవో నాగేశ్వరరావు, ఏఈవోలు ఆదర్శ్, నజ్మాకౌసర్ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-ఖమ్మం

ఖమ్మం నగరం 15వ డివిజన్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భిరెడ్డి నాగచంద్రారెడ్డి అధ్వర్యంలో రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సమక్షంలో గురువారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో డివిజన్ నుండి నాయకులు రావూరి రాజేష్‌తో పాటు సామినేని నాగేశ్వరరావు, పత్తిపాటి అప్పారావు, గుండె ఆదినారాయణ, ఉపేందర్ రావు, గుండె నాగరాజు, గుండె రాజు, గుండె మహేష్, సంపంగి వీరబాబు, గురుముచ్చు వెంకన్న, బుర్ర తిరుమల్, నల్లగట్ల శ్రీను, మొకపోతుల వెంకటేష్, తోటమల్ల సామేలు, తోటమాలి వెంకయ్య, రత్నం, గుండె తెలపయ్య, సంపంగి, అంజి, బొడ్డు కోటేశ్వరావు, నల్లగట్ల పుల్లయ్య, గుండె ధర్మయ్య, ఆమడాల వెంకటరత్నం, రావూరి సైదులు, రావూరి సతీష్, రావూరి నాగయ్య, రావూరి వెంకటేశ్వర్లు డీలర్ అబ్బూరి, సామినేని లింగయ్య, రావూరి శిరీష, అబ్బురు ప్రభాత, అబ్బూరి మంగారావ్, ముఖపాటి రామకృష్ణ, జానయ్య, ఎర్రుల దినేష్, మొకపోతుల మున్న, మగపోతుల నాగరాజు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కురాకుల వలరాజ్, యువజన నాయకులు, గాదె అనిల్ కుమార్, సామినేని ఉదయ్, డివిజన్ అధ్యక్షుడు యాథ్రం శెట్టి రవి, మొర్రిమేకల కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.



తుమ్మల విజయాన్ని కాంక్షిస్తూ ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-ఖమ్మం

నగరంలోని 4, 5, డివిజన్లలో మాజీ మంత్రి ఖమ్మం అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ గురువారం సీతారామ దేవాలయం, అభయ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గడప గడపకు కాంగ్రెస్ నినాదంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్ళి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో అరు పథకాల గ్యారెంటీ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏలూరి శ్రీనివాసరావు, పల్లెబోయిన చంద్రయ్య,యల్లపల్లి హనుమంతరావు,తుమ్మల శేషు, నాగేందర్ సింగ్,రామాచారి, సుభాని, పల్లెబోయిన శ్రీను, మణికంఠ, మేకల వీరన్న, విజయ్, ఎం.కృష్ణ, గుట్టి చక్రవర్తి, తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న వారిని రక్తం ఒక్కటే కాపాడుతుంది

నవతెలంగాణ-వైరాటౌన్

యువ భారత్ శక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైరా మండలం వల్లాపురం గ్రామంలో యువత సహకారంతో ఉచిత రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యువ భారత్ శక్తి ఫౌండేషన్ ఇంచార్జీ శీను మాట్లాడుతూ గవర్నమెంట్ హాస్పిటల్స్ నందు చికిత్స పొందుతున్న నిరుపేదలకు సమయానికి రక్తం అందించాలనే ఉద్దేశంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామన్నారు. రక్తదాన శిబిరంలో ముందుకు వచ్చి రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నవీన్, శ్రీను, గోపి, ప్రవీణ్, సన్నీ, నాగరాజు, లెనిన్, తెజా, తిరుపతిరావు, మస్తాన్, హరీష్, బన్నీ, నీరజ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

వైరా పాస్టర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-వైరాటౌన్

వైరా మండలం తాటిపూడి గ్రామంలో పాస్టర్ అడుసుమల్లి భాస్కర్ మందిరం వద్ద గురువారం నిర్వహించిన వైరా టౌన్ అండ్ ఏరియా పాస్టర్స్ అసోసియేషన్ సమావేశం నందు పాస్టర్స్ నూతన కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బందుల స్టీవెన్ ప్రేమ్ సన్, కార్యదర్శిగా పుసులూరి సురేష్, ఉపాధ్యక్షుడుగా మోదుగు వినోద్ కుమార్, కోశాధికారిగా కటారు రూపస్ బాబు, సహాయ కోశాధికారిగా కన్నెగంటి యెషయాలను ఎన్నుకున్నారు. నూతన సభ్యులు మాట్లాడుతూ అసోసియేషన్ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులు చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ల సంఘం గౌరవ అధ్యక్షులు మోదుగు యెహోషువ, సుధాకర్, కొర్నెలి, అజరయ్య విజయరాజు, మండల, టౌన్ పాస్టర్లు పాల్గొన్నారు.

దేవాలయంలో చోరీ

నవతెలంగాణ-తల్లాడ

మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలో కొలువై ఉన్న స్వయంభు శ్రీ గోదాదేవి సమేత శ్రీ వెంకటాచలపతి దేవాలయంలో బుధవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ఆలయంలో ప్రవేశించి హుండీ పగలగొట్టి నగదు చోరీ చేశారు. గ్రామస్తుల కథనం ప్రకారం గురువారం ఉదయం ఆలయంలోకి వచ్చిన పూజారి వరప్రసాద్ ఆచార్యులకు ఉండి లాకులు తొలగించి ఉండడంతో దొంగతనం జరిగిందని గుర్తించి వెంటనే గ్రామస్తులకు సమాచారం ఇచ్చారని తెలిపారు.

ఉత్తమ్ కుమార్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-మధిర

రైతులకు పెట్టుబడి గోస తీర్చే రైతు బంధు పథకం పై విషం కక్కిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఎవరు విశ్వసించరని మధిర మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. రైతు బంధు పథకాన్ని నిలిపివేయాలంటూ కేంద్ర ఎన్నికల సంఘానికి ఉత్తమ్ కుమార్ రెడ్డి లేఖ రాయడాన్ని నిరసిస్తూ మధిర పట్టణం లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఉత్తమ్ కుమార్ రెడ్డి దిష్టిబొమ్మను గురువారం దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

గుర్రం కుటుంబాలను కలిసిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పువ్వాడ

నవతెలంగాణ-ఖమ్మం కార్పొరేషన్

ఖమ్మం నగరంలోని ప్రముఖ జీవి మాల్ అధినేత గుర్రం ఉమా మహేశ్వర రావు, ఆయన సోదరులు గుర్రం నర్సింహారావు, గుర్రం అశోక్ కుమార్‌ల కుటుంబాలను గురువారం బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్, డీసీసీబీ చైర్మెన్ కురాకుల నాగభూషణం వారి నివాసానికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం వారితో రానున్న ఎన్నికల్లో తనకు పూర్తి మద్దతు తెలిపి తనను గెలిపించాలని పువ్వాడ అజయ్ కుమార్ కోరారు.



నన్ను ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా : లింగాల కమల్ రాజ్

నవతెలంగాణ-మధిర

నన్ను ఆశీర్వదించి గెలిపించండి అభివృద్ధి చేస్తానని బీఆర్ఎస్ పార్టీ మధిర నియోజక వర్గ అభ్యర్థి లింగాల కమల్ రాజు అన్నారు. గురువారం మధిర పట్టణ పరిధిలో పలు వార్డులలో ఇంటింటి ప్రచారం ఆయన నిర్వహించారు. నేరుగా ఓటర్లను కలిసి ఓట్లు అభ్యర్థించి మాట్లాడారు. అందుబాటులో ఉండే నాయకుడు కావాలో... హైదరాబాదులో ఉండే నాయకుడు కావాలో ఒక్క నిమిషం ఆలోచించి ఓటేయండి అని, నాకు ఒక్క అవకాశం ఇచ్చి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల కార్యాచరణపై సమావేశం

నవతెలంగాణ-తల్లాడ

రాబోయే అసెంబ్లీ ఎన్నికల కార్యాచరణ పై మండలంలోని రాజకీయ పార్టీలతో తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీవో శ్రీదేవి గురువారం సమావేశం నిర్వహించారు. ఎన్నికల కార్యాచరణ పై రాజకీయ పార్టీల నాయకులకు పలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు తాతా భాస్కరరావు, అయినాల రామలింగేశ్వర రావు, శీలం సత్యనారాయణరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఆర్. వీర మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కటికి కిరణ్, బిజెపి నాయకులు వెంకట రామారావు, గాద కృష్ణారావు పాల్గొన్నారు.

అన్నదానం

నవ తెలంగాణ-మధిర

మధిర పట్టణంలోని రెండో వార్డ్ ఎన్జీవోస్ కాలనీలో అభయ సాయి మందిరంలో ప్రతి గురువారం అన్నదాన కార్యక్రమంలో భాగంగా దాతలు అళ్ళ నాగబాబు అపర్ణసహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీఎస్ బాలికల పాఠశాలలో అల్పాహార పథకం

నవతెలంగాణ-మధిర

తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన బ్రేక్ ఫాస్ట్ (అల్పాహార) పథకాన్ని కలెక్టర్(ప్రభుత్వ) ఆదేశాలు ప్రకారం ఎంపీపీఎస్ బాలికలు మధిర, మధిర మండలాల నందు అల్పాహారంగా ఇడ్లీ ,చట్నీని విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని మండల విద్యాధికారి ప్రభాకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యరమల కోటారెడ్డి, బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హైమావతి, రాజ్యలక్ష్మి, అఫ్రత్, శోభారాణి, రామకృష్ణ, ఆంజనేయులు, నాగమణి పాల్గున్నారు.

ఉద్యోగ విరమణ పొందిన హోంగార్డుకు సన్మానం

నవతెలంగాణ- ఖమ్మం

ఉద్యోగ విరమణ పొందిన హెూంగార్డు భావన రూషిను పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ పూలమాలలు, శాలువలతో సన్మానించారు. గురువారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో హెూంగార్డ్ ఆర్ఐ సురేష్, ఖమ్మం జిల్లా హెూంగార్డ్ ఆఫీసర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మహమ్మద్ రఫీ, రవి, వేంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న కొండూరు సుధాకర్

నవతెలంగాణ-కల్లూరు

మండల పరిధిలోని పుల్లయ్య బంజర గ్రామంలో బీసీ కాలనీ, నీళ్ల ట్యాంక్ సెంటర్, వద్ద ఏర్పాటు చేసిన బతుకమ్మ, దుర్గమ్మ వారి విగ్రహం వద్ద పూజ కార్యక్రమాలలో కాంగ్రెస్ సత్తుపల్లి నియోజకవర్గ నాయకులు కొండూరు సుధాకర్, ప్రత్యేక పూజలు నిర్వహించి మహిళలతో కలిసి బతుకమ్మ ఆటలాడారు. తనను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో, యాస వెంకటేశ్వరరావు, బుర్రి వీరయ్య, కృష్ణశెట్టి కొండలు, నాయక్ తండ సర్పంచ్ మోహన్ నాయక్, మద్దిబోయిన నాగరాజు, చందు, సర్పంచ్ రాళ్లబంజర ప్రసాద్ ,మామిడి చెట్టు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కందాల.. పక్కాలోకల్

* దిగుమతి నేతలతో ఒరిగేది శూన్యం
* అభివృద్ధికి కేరాఫ్‌గా నిలిచాను...
* ఇంజనీరింగ్, నర్సింగ్ కాలేజీలు తెచ్చా..
* ప్రజలకు సమస్య వస్తే గుర్తొచ్చేది నేనే..
* నేడు కేసీఆర్ సభకు లక్ష మంది లక్ష్యం

'నవతెలంగాణ'తో బీఆర్ఎస్ పాలేరు అభ్యర్థి ఉపేందర్‌రెడ్డి

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

పాలేరు నియోజకవర్గాన్ని గడిచిన ఐదేళ్లలో అభివృద్ధి పథంలో నిలిపానని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి కందాల ఉపేందర్‌రెడ్డి అన్నారు. ప్రజలకు తలలో నాలుకలా ఉన్నానని, ఏ సమస్య వచ్చినా పోలీసుస్టేషన్‌కు వెళ్లకుండా తనకు ఫోన్‌లు చేసి చెప్పుకుంటారన్నారు. నియోజకవర్గంలోని కూసుమంచి మండలం రాజ్‌పేట తమ స్వగ్రామం అన్నారు. మిగిలిన పార్టీల నుంచి వచ్చే వారంతా దిగుమతి నేతలు అన్నారు. నాలుగురోజులు ఉండిపోయే వారేనన్నారు. కందాల పక్కాలోకల్ అనే విషయాన్ని ప్రజలు గుర్తెరిగి ఓటేయాలని కోరారు. శుక్రవారం నియోజకవర్గంలోని జీళ్లచెరువులో నిర్వహించే ప్రజాఆశీర్వాద సభను విజయవంతం చేయాలని కోరారు. దీనికి కేసీఆర్ హాజరవుతున్నట్లు తెలిపారు. 'నవతెలంగాణ' ప్రతినిధితో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. వివరాలు కందాల మాటల్లోనే...

నేటి సభకు లక్ష మంది లక్ష్యం...

నియోజకవర్గంలోని జీళ్లచెరువులో నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభకు ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖరరావు ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారు. ఈ సభకు నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి లక్ష మందిని తరలించాలని టార్గెట్‌గా పెట్టుకున్నాం.

దిగుమతి నేతలతో ఒరిగేది లేదు...


అక్కడ ఇక్కడ టిక్కెట్లు దొరకని నేతలు ఇక్కడికి వస్తున్నారు. కందాల పక్కాలోకల్...అంతకు మించి సామాన్యులకు కూడా అందుబాటులో ఉంటాడని జనం విశ్వసిస్తున్నారు. దిగుమతి నేతలతో ఒరిగేదేమీ లేదని ప్రజలు గ్రహించారు. అందుకే ఈ ఎన్నికల్లోనూ తనకు పట్టం కడతారని విశ్వసిస్తున్నాను.

అభివృద్ధిలోనూ తగ్గలేదు...

అభివృద్ధి విషయంలోనూ ఏమాత్రం తగ్గలేదు. రెండేళ్లపాటు కరోనా కారణంగా కొంత అభివృద్ధి మందగించినా ఆ తర్వాత స్పీడప్ చేశాం. నియోజకవర్గ వ్యాప్తంగా సీసీ రోడ్లు, అంతర్గత రహదారులు నిర్మించాం. మున్నేరు వరదల నుంచి ప్రజలను రక్షించేందుకు ఆర్‌సీసీ వాల్ మంజూరు చేయించాం. అనేక సీసీ రోడ్లు మంజూరై ఉన్నాయి. ఎన్నికల కోడ్ కారణంగా ఆగాయి. ఎన్నికల అనంతరం వాటిని చేపడుతాం. ఇంజనీరింగ్, నర్సింగ్ కాలేజీలు నియోజకవర్గానికి రప్పించా.

ఏ సమస్య వచ్చినా గుర్తొచ్చేది నేనే..

నియోజకవర్గంలో ప్రజలకు ఏ సమస్య వచ్చినా ముందుగా గుర్తొచ్చేది నేనే. కుటుంబ సమస్యలు కూడా నాతో చెప్పుకుని పరిష్కరించుకున్నవాళ్లు ఉన్నారు. పోలీసుస్టేషన్‌కు వెళ్లకుండా నా దగ్గరకు వచ్చి సమస్యలు చెప్పి పరిష్కరించుకుంటారు. నాకు సంబంధం లేని పోలీసుకేసుల్లోకి నన్నులాగి...నాపేరు బదనాం చేసేందుకు ప్రత్యర్థులు కుట్ర చేస్తున్నారు. వాటిని ప్రజలే తిప్పికొడతారు.



చనిపోయిన కుటుంబానికి ఆసరా అయినా...

నియోజకవర్గంలో చనిపోయిన ప్రతి కుటుంబానికి ఆసరా అయ్యా. కుటుంబసభ్యులను కోల్పోయి దు:ఖంలో ఉన్నవారిని పరామర్శించి, రూ.10వేల చొప్పున సాయం చేశా. నాలుగేళ్లుగా రూ.5కోట్లకు పైగా ఇందుకు వెచ్చించా. అనేక మందికి హైదరబాద్ వంటి చోట కార్పొరేట్ ఆస్పత్రుల్లో నాణ్యమైన వైద్యం లభించేలా నావంతు కృషి చేశా. అవసరమైతే ఆర్థికంగా కూడా తోడ్పాటునందించా.

నిరుద్యోగులకు తోడ్పాటు...

నియోజకవర్గంలోని నిరుద్యోగులకు గ్రూప్స్, ఎస్సై, కానిస్టేబుల్ తదితర కోచింగ్‌లు స్వంత ఖర్చులతో ఇప్పించా. పేరున్నికున్న కోచింగ్ సెంటర్ల నుంచి ఫ్యాకల్టీలను రప్పించి బోధన చేయించా. అందరికీ మధ్యాహ్న భోజన వసతి సౌకర్యం కూడా కల్పించా. సుమారు రెండు వేల మందికి పైగా నిరుద్యోగులు ఈవిధంగా కోచింగ్ తీసుకున్నారు. ఎస్సై, కానిస్టేబుల్ రాత పరీక్షల్లో ఉత్తీర్ణులైన వారికి ఫిజికల్ టెస్టుల్లోనూ రాణించేలా కోచింగ్ ఇప్పించా. వారికి కావాల్సిన బలవర్ధకమైన ఆహారం కూడా అందించాం. ఇలా ఎన్నో సేవ కార్యక్రమాలు నిర్వహించా. నేను చేసిన అభివృద్ధి, సేవ కార్యక్రమాలే నన్ను విజేతంగా నిలుపుతాయని విశ్వసిస్తున్నా.

బీఆర్ఎస్‌కే ఓటు అడిగే హక్కు...

అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి అన్ని వర్గాలకు ఆసరా అయిన బీఆర్ఎస్‌కే ఓటు అడుగే హక్కు ఉంది. ప్రత్యర్థి ఎవరైనా...ఎంతటి వారైనా...పాలేరులో కారు జయకేతనం ఎగురవేస్తుంది. శుక్రవారం నియోజకవర్గంలోని కూసుమంచి మండలం జీళ్లచెరువులో నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాల్సిందిగా కోరుతున్నా.



రైతులకు విద్యుత్ సాగు, నీటి కష్టాలు

ఎండుతున్న వరి పొలాలు

ఆందోళనలో రైతులు

నవతెలంగాణ-తల్లాడ

తల్లాడ మండలంలో సాగు జలాలు అందక, చేతికందే పంట ఎండిపోతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైతుల కథనం ప్రకారం మండలంలో సుమారు 26,000 ఎకరాల్లో వరి సాగు చేశారు. ఎకరా కుసుమారుగా 20 వేల వరకు పెట్టుబడులు పెట్టి పొట్ట దశలో సాగు జలాలు అందక తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నామన్నారు, తెల్లగ వరం రైతులు, విద్యుత్‌శాఖ అధికారులకు గొల్లగూడెం రైతులపై ఫిర్యాదు చేశారు. కిష్టాపురం గొల్లగూడెం రైతులు 11 కేవీ పై ఫెన్సింగ్ వైర్లు సైకిల్ చైన్లు వేసి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగిస్తున్నారని దీంతో తమ మోటర్లు నిలిచి పొలాలకు నీరందడం లేదన్నారు. తమ ట్రాన్స్‌ఫార్మర్లను ఫీజులు తొలగించి తమకు విద్యుత్ సరఫరా లేకుండా చేసి తమ పొలాలకు మోటార్లకు విద్యుత్ సరఫరా చేయకుండా తమకు ఆ న్యాయం చేస్తున్నారని తెలగవరం రైతులు వాపోయారు. వెంకన్నపేట ఫీడర్ నుండి అంజనా పురం ఫీడర్‌కు తమ లైన్లు మార్చాలని, ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుత్ సిబ్బందిని కాపలా ఉంచాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

సీఎం పర్యటనను విజయవంతం చేయండి

జిల్లా యూత్ అధ్యక్షులు చింత నిప్పు కృష్ణ చైతన్య

నవతెలంగాణ-తల్లాడ

నవంబర్ 1న సీఎం పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా యూత్ అధ్యక్షుడు చింత నిప్పు కృష్ణ చైతన్య పిలుపునిచ్చారు. తల్లాడ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ యూత్ అండ్ సోషల్ మీడియా సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సోషల్ మీడియా కమిటీలు ఎల్లప్పుడూ ఎలర్ట్‌గా ఉండాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆర్.వీర మోహన్‌రెడ్డి, యూత్ అధ్యక్షులు శీలం శ్రీనివాస్‌రెడ్డి, సోషల్ మీడియా మండల అధ్యక్షులు దుప్పట్ నరేష్, తదితరులు పాల్గొన్నారు.



నేడు ప్రజా ఆశీర్వాద సభ

నవతెలంగాణ-కూసుమంచి

మండలంలోని జీళ్ళ చెరువు గ్రామంలో శుక్రవారం జరగనున్న ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లను గురువారం ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు, పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ తాత మధుసూదన్ పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి కేసీఆర్ రానున్న ఈ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్, డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు బెల్లం వేణు, బీఆర్ఎస్ జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారానికి పర్మిషన్ తప్పనిసరి

ఆర్డీఓ అశోక చక్రవర్తి

నవతెలంగాణ-పెనుబల్లి



జరగనున్న శాసనసభ ప్రచారానికి రాజకీయ పార్టీలు ఎలక్షన్ కమిషన్ అనుమతులు తప్పనిసరి అని ఆర్డీవో, నియోజకవర్గ ఎలక్షన్ కమిషన్ ఎన్నికల ఇన్‌చార్జి అశోక్ చక్రవర్తి అన్నారు. పెనుబల్లి మండల కార్యాలయంలో రాజకీయ పార్టీలు, అధికారులతో, ఎన్నికల నియమ నిబంధనలపై ఎంపీడీవో శ్రీనివాసరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ రాజకీయ పార్టీలు ప్రభుత్వ స్థలాలు కూడా ఎన్నికల అనుమతికి కోరవచ్చునని సంబంధిత అధికారి అనుమతి మేరకే ఆ స్థలాన్ని ప్రచారానికి కేటాయించనున్నట్టు తెలిపారు. ఒకే రోజు ప్రచారం అన్ని పార్టీలు నిర్వహించడం వల్ల శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుందని, ముందస్తుగా ప్రచార అనుమతులు పొందిన వారికి ఆయా ప్రాంతాల్లో ప్రచారానికి అనుమతి ఇవ్వనున్నట్టు తెలిపారు. మండలంలో శాసనసభ ఎన్నికలు సజావుగా జరిగేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని తాసిల్దార్ ప్రతాప్ కోరారు. ఈ సమావేశంలో ఈఓఆర్‌డీ వాల్మీకి కిషోర్, జెడ్పీటీసీ చెక్కిలాల మోహన్‌రావు, బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ, నాయకులు కనగాల వెంకట్రావు, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, బుర్ర నరసింహారావు, ఎన్‌డి నాయకులు బీరెల్లి లాజరు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారంలోకి రానుంది

మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

నవతెలంగాణ-ఖమ్మం



వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రానున్నదని, ఎవరెన్ని ప్రలోభలకు గురి చేసినా మన విజయాన్ని అడ్డుకోలేరని మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ధీమా వ్యక్తం చేశారు. గురువారం ఖమ్మంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో టూ టౌన్ పరిధిలోని డివిజన్ ల బూత్ లెవెల్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇక్కడ ఒక పెద్ద మనిషి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాడని, పాలేరు ప్రజల కాళ్ళు కడుతా అని తిరిగి తిరిగి.. ఇప్పుడు కొత్తగా ఖమ్మం ప్రజల కాళ్ళు కడుగుతా అని కొత్త రాగం ఎత్తుకోవడం విచిత్రంగా ఉందన్నారు. ఢిల్లీ నుండి గల్లీ దాకా ఏ సర్వే తీసుకున్నా బీఆర్ఎస్ పార్టీయే గెలుస్తుందని, రిపోర్ట్ ఉందని, అందులో మనం ఉండాలి అంటే ప్రతి నాయకుడు, కార్యకర్తలు మీ మీ డివిజన్ లో కథనరంగంలోకి దిగాలన్నారు. ఎవరెన్ని ప్రలోబలకు గురి చేసినా మన విజయాన్ని అడ్డుకోలేరని చెప్పారు. ఈ కార్యక్రమంలో నగర పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, ఏఎంసీ చైర్మన్ దోరేపల్లి శ్వేత, కార్పొరేటర్ మోతారపు శ్రావణి, పగడాల శ్రీవిద్యా, రాపర్తి శరత్, భీ రెడ్డి నాగచంద్రారెడ్డి, సుధాకర్, జక్కుల లక్ష్మయ్య, పొన్నం వెంకటేశ్వర్లు, పాలెపు వెంకట రమణ, పైడిపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రక్తదానంతో ప్రాణదాతలమవుతామం

అడిషనల్ డీసీపీ ప్రసాద్ రావు

నవతెలంగాణ-ఖమ్మం



రక్తదానంతో ఆపదలో ఉన్న వారికి ప్రాణదాతలు అవుతామని అడిషనల్ డీసీపీ, లా అండ్ ఆర్డర్ ప్రసాద్‌రావు అన్నారు. పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా గురువారం పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లోని పోలీస్ శిక్షణ కేంద్రంలో రక్తదాన శిభిరం కార్యాక్రమం నిర్వహించారు. తొలుత అడిషనల్ డీసీపీ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సమాజంలో పోలీస్ శాఖ చాలా కీలకమైన శాఖ అని, విధి నిర్వాహణలో ఎంతో మంది పోలీసులు ప్రాణాలు అర్పించారన్నారు. వారి కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉండి వెన్నంటి ఉండేవిధంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామన్నారు. రక్తదానం ఇవ్వడానికి వాలంటరీగా వచ్చిన కేంద్ర సాయుధ పోలీసు బలగాలు, ఆటో డ్రైవర్ల అందరికీ అభినందనలు తెలిపారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమంలో భాగంగా ఆన్‌లైన్ వ్యాస రచన పోటీలు, ఆన్‌లైన్ ఒపెన్ హౌజ్, ర్యాలీలు, అమరవీరుల కుటుంబాల సభ్యుల సమస్యలు, సందేహాలు తెలుసుకోవడం మొదలగునవి నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి, ఏసీపీలు హరికృష్ణ, ప్రసన్న కుమార్, సారంగపాణి, కృపాకర్, నర్సయ్య, సిఐలు స్వామి, కుమారస్వామి, అశోక్, సర్వయ్య, ఆర్ ఐలు కామరాజు, శ్రీశైలం, సురేష్ , డాక్టర్ జితేంధర్, సంకల్పం తాలసేమియా స్వచ్ఛంద సంస్థ,ఆటో యునియన్ నాయకులు పాల్వంచ కృష్ణ పాల్గొన్నారు.

ఉత్కంఠకు తెరపడినట్లేనా..?



* ఢిల్లీలో ఇల్లందు కాంగ్రెస్ నేతల ధర్నాతో ఏఐసీసీ షాక్
* ధర్నాలు చేయకండి బంజారాలకే ఇల్లందు టికెట్
* ఏఐసీసీ కార్యదర్శి వేణుగోపాల్ హామీ
* జాతీయ నేతలకు కృతజ్ఞతలు
* నియోజకవర్గ నేతలు దళసింగ్, జెడ్‌పీటీసి ప్రవీణ్, చీమల



ఢిల్లీలో ఆందోళన(ఫైల్)

నవతెలంగాణ-ఇల్లందు

కార్యర్తలు, నాయకుల కష్టాలతో కోరం కనకయ్యను ఎంఎల్‌ఏగా గెలిపిస్తే గెలిచిన మూడు నెలలకే మోసం చేసి బీఆర్ఎస్ పంచన చేరారని, మళ్ళీ కాంగ్రెస్‌లోకి వచ్చి టికెట్ కోసం ప్రచారాలు నిర్వహించడంతో పార్టీ శ్రేణులు అయోమయంలో పడ్డారు. నియోజకవర్గం నుండి 32 మంది ఆశవాహులు కాంగ్రెస్ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో కోరం కనయ్య టికెట్ పొందడానికి ప్రయత్నిస్తున్నారు. శ్రీనివాస్ రెడ్డి గట్టిగా కృషి చేస్తున్నట్లు పార్టీ శ్రేణులు వాపోతున్నారు. ఇక కోరంకే ఇల్లందు అసెంబ్లీ టికెట్ ఇస్తారని ఆశించారు. దీంతో 32 మంది దరఖాస్తు చేసుకున్న ఆశవాహులంతా ఏకమయ్యారు. కోరంకు టికెట్ ఇస్తే సహకరించమని ఓడిపోతే అధిస్టానిదే బాధ్యతని హెచ్చరించారు. అయినప్పటికీ టిపిసిసి కోరం కనయ్యకే టికెట్ ఇస్తారని ప్రచారం జరుగుతుండటంతో టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న 18 బుధవారం ఢిల్లీ వెళ్ళారు. ఏఐసిసి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ధర్నా ఫోటోలు, సమాచారం అంతా వాట్సాప్‌లో పోస్టింగ్ చేశారు. దీంతో స్థానికంగానే కాకుండా జాతీయ స్థాయిలో కూడన ప్రచారం పొందింది. దేశంలో ఈ రకంగా ధర్నా చేయడం అరుదుగా జరుగుతుంది. దీంతో ఏఐసిసి షాక్‌తో నేతలను పిలిచి మాట్లాడినట్లు తెలిసింది. ఈ సందర్భంగా ఢిల్లీ వెళ్ళిన ఇల్లందు నేతలు దళ్‌సింగ్, చీమల వెంకటేశ్వర్లు, విజయలక్ష్మి, కామేపల్లి జెడ్పీటీసీ ప్రవీణ్‌నాయక్‌లు గురువారం ఫోన్‌లో విలేకర్లతో మాట్లాడారు. ధర్నాను జాతీయ నాయకురాలు సోనియా గాంధీ చూసి వెళ్ళినట్లు తెలిపారు. గురువారం ఏఐసీసీ కార్యదర్శి కెసి వేణుగోపాల్, ఠాగూర్, మురళీధర్, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్కలకు సమస్యలు ఆవేదన వినిపించినట్లు తెలిపారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బంజారాలకు 6, ఆదివాసీలకు 6 అసెంబ్లీ సీట్లు కేటాయిస్తామని చెప్పారన్నారు. అక్కడే ఉన్న మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డితో మాట్లాడారని ఇల్లందు టికెట్ కోరం కనకయ్యకు ఇవ్వాల్సిందేనని లేకుంటే తను కూడా పోటీ చేయనని అన్నట్లు తెలిపారు. దీంతో అధిష్టానం నచ్చజెప్పారని అన్నారు. బంజారాలకు ఇల్లందు, దేవరకొండ, వైరా, డోర్నకల్, మహబూబాబాద్, ఆదిలాబాద్ జిల్లాలో ఒకటి, ఆదివాసీలకు ములుగు, పినపాక, భద్రాచలం, అశ్వారావు పేట ఇతర చోట్ల మరో రెండు మొత్తం 12 అసెంబ్లీ సీట్లు గిరిజనులకు కేటాయించినట్లు తెలిపారు.

జాతీయ నేతలకు కృతజ్ఞతలు : నియోజకవర్గ నేతలు దళసింగ్, జెడ్‌పిటీసి ప్రవీణ్, చీమల వెంకటేశ్వర్లు

కోరం కనయ్యకు టికెట్ ఇవ్వవద్దని రాష్ట్ర టీపీసీసీకి ఎన్నో వినతులు, విజ్ఞప్తులు చేశామని చివరికి ఢిల్లీ వెళ్ళి ఏఐసీసీ కార్యాలయం ఎదుట ధర్నా చేశామన్నారు. హరిప్రియ, కోరం కనయ్యలు కాంగ్రెస్ పార్టీకి ఎలా మోసం చేశారో, నియోజకవర్గంలోని కార్యాకర్తల ఆవేదన అధిస్టానానికి వినిపించామన్నారు. ఇంత దూరం వచ్చి ధర్నాలు చేయడం పట్ల వారు ఆశ్చర్యం వ్యక్తం చేశారని నియోజకవర్గ నేతలు దళ్‌సింగ్, జెడ్‌పిటీసి ప్రవీణ్, చీమల అన్నారు. ఇల్లందు టికెట్ బంజారాలకే ఇస్తున్నట్లు హామీ ఇచ్చారని తెలిపారు. జాతీయ నేతలందరికి కృతజ్ఞతలు తెలిపారు.



శానిటేషన్ నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

* డీపీఓ లక్ష్మీ రమాకాంత్

నవతెలంగాణ-దుమ్ముగూడెం

గ్రామాల్లో శానిటేషన్ నిర్వహణ పట్ల గ్రామ పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని డీపీఓ లక్ష్మీ రమాకాంత్ సూచించారు. గురువారం మండల పర్యటనలో భాగంగా తూరుబాక, ములకపాడు, మహాదేవ పురం, ఆర్లగూడెం, లచ్చిగూడెం మారాయిగూడెం గ్రామపంచాయతీలను సందర్శించినారు. ఈ సందర్భంగా ఆయన డంపింగ్ యార్డ్ నిర్వహణ, తడి చెత్త పొడి చెత్త శానిటేషన్ నిర్వహణ ప్రతిరోజు సవ్యంగా చేయుటకు సూచనలు సలహాలు ఇచ్చారు. మారాయిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో రికార్డులు పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీవో ముత్యాలరావు ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్ లు, కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ చేసే కుట్రలకు ప్రజలు బుద్ది చెప్పాలి

* బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సతీష్ రెడ్డి

నవతెలంగాణ-పినపాక

రైతు బంధు నిలిపివేయాలనడం కాంగ్రెస్ దుర్మార్గానికి పరాకాష్ట అంటూ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సతీష్ రెడ్డి మండిపడ్డారు. మండల పరిధిలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రైతు బంధు పథకాన్ని నిలిపివేయాలని కాంగ్రెస్ ఈసీకి ఫిర్యాదు చేయటం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ రద్దుల పార్టీ అంటూ దుయ్యబట్టారు. కాంగ్రెస్ వ్యవహరిస్తున్న తీరుపై ప్రజలు ఉద్యమించాని, తిరగబడాలని, గ్రామాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రైతు బంధు నిలివేయాలంటారు, ఉచిత విద్యుత్ అవసరం లేదంటారు, మిషన్ భగీరథ కూడా ఆపేయాలని అనేలా కాంగ్రెస్ తీరు ఉంది అంటూ మండిపడ్డారు. ఈ సమావేశంలో ఎంపీపీ గుమ్మడి గాంధీ పాల్గొన్నారు.



కర్ణాటక ప్రజలలాగా మోసపోకండి

బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయండి

ఎంపీ నామా నాగేశ్వరరావు

రూ.800కోట్లతో అభివృద్ధి చేసా...మరోసారి అవకాశం ఇవ్వండి : మెచ్చా

నవతెలంగాణ-దమ్మపేట

కర్ణాటక ప్రజలలాగా మోసపోకండని, బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు అన్నారు. గురువారం మండల కేంద్రంలో నామా నాగేశ్వరరావు, అశ్వారావుపేట నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు మండల ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నామా మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న ప్రజలకు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలే మరోసారి పార్టీని గెలిపిస్తాయని, కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే తెలంగాణలో గడ్డుకాలం వస్తుందని అన్నారు.మూడోసారి కేసీఆర్ సీఎం కాబోతున్నారని అందులో ఎలాంటి సందేహం లేదని, పార్టీ అభ్యర్థి మెచ్చా నాగేశ్వరావుకు ఓటు వేసి గెలిపిస్తే తామిద్దరం జోడెద్దులు లాగా నియోజకవర్గ అభివృద్ధికి పని చేస్తామని అన్నారు. అనంతరం మెచ్చా నాగేశ్వరరావు మాట్లాడుతూ నియోజకవర్గానికి తాను ఎమ్మెల్యే అయిన తర్వాత 800 కోట్ల నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేశానన్నారు. మరోసారి తనకు అవకాశం కల్పించాలని కోరారు. అనంతరం ఎంపీ నామ మండలంలోని 31 గ్రామపంచాయతీల గ్రామ కమిటీలతో ప్రత్యేకంగా మాట్లాడారు. అలాగే అశ్వారావుపేట నియోజకవర్గ యువజన విభాగం సెక్రెటరీగా యార్లగడ్డ శ్రీనివాస్ రావును నియమించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, మండల నాయకులు, ఉప సర్పంచ్‌లు, గ్రామ పెద్దలు కమిటీ అధ్యక్ష కార్యదర్శులు, పాల్గొన్నారు.

శుద్ధ జలానికి ఆదివాసీలు దూరం

* పగిలిన నీటి ట్యాంకులు
* పట్టించుకోని అధికారులు
* ఆదివాసీల విన్నపాలు అరణ్య రోదనలు
* ఒక కోటి 30 లక్షల ప్రజాధనం వృథా

నవతెలంగాణ-చర్ల

ప్రజా ఆరోగ్యానికి పెద్దపీట వేస్తానంటూ ప్రలాభాలు పలుకుతున్న బీఆర్ఎస్ పార్టీకి మారుమూల ఏజెన్సీ ప్రాంతంలోని ఆదివాసీలు శుద్ధ జలానికి దూరమైన దుస్థితి కనపడటం లేదా అని పలువురు బాహాటంగా విమర్శిస్తున్నారు. దానికి ప్రత్యక్ష నిదర్శనం మండల పరిధిలోని చెన్నాపురం, ఎర్రంపాడు గ్రామాలలో మిషన్ భగీరథ తాగునీరు ఇవ్వకపోగా సోలార్ శక్తి ఆధారిత నీటి సరఫరా పంపు మరమ్మతులకు గురైనా అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడమే.గడిచిన 5 నెలలుగా ఎర్రపాడు గ్రామంలో సోలార్ శక్తి ఆధారిత నీటి సరఫరా పంపు ద్వారా ఏర్పాటు చేసిన నీటి ట్యాంకు పగిలి తాగునీరు అంతా వృథా అవుతున్న సంబంధిత అధికారులు కానీ, కార్యదర్శి కానీ, ప్రజా పాలకులు సర్పంచ్ కానీ అటువైపు చూడకపోవడంపై గిరి పుత్రులు మండిపడుతున్నారు.

2020 సంవత్సరంలో మండల వ్యాప్తంగా సుమారు 16 హ్యాపీటేషన్లో సోలార్ శక్తి ఆధారిత నీటి సరఫరా పంపులను సుమారు ఒక కోటి 30 లక్షల రూపాయల వ్యయంతో ఎర్రంపాడు, చెన్నాపురం, బత్తెనపల్లి, గోరుకొండ, కమలాపురం, కృష్ణారాంపాడు మొదలగు ఆదివాసీ గ్రామాలలో నిర్మించారు. ప్రభుత్వ లక్ష్యం ఉన్నతమైనదైనప్పటికిని సంబంధిత అధికారుల నిర్లక్ష్యం వల్ల ఆ పథకం ఆదిలోనే హంసపాదుల నీరుకారుతోందని పలువురు విమర్శిస్తున్నారు. శుద్ధ జలం మాట దేవుడెరుగు కానీ కనీసం తాగునీరు లేక వర్షాభావ పరిస్థితులలో బోరు బావుల నుండి కిలుము వాసన వచ్చే అపరిశుభ్రమైన నీరు



తాగి రోగాల భారీన వస్తుందని నిరుపేద ఆదివాసీలు ఆందోళన చెందుతున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు దృష్టి సారించి ఆదివాసీ గ్రామాలలో ఉన్న తాగునీటి వసతులను మరమ్మతులు చేయించి వచ్చే వేసవిలో నీటి కష్టాలు తీర్చాలని పలువురు గిరిజనులు వేడుకుంటున్నారు.

-మంచినీళ్లకు ఇబ్బంద వుతుంది : అడమయ్య, చెన్నాపురం గ్రామ యువకుడు



మా గ్రామానికి మిషన్ భగీరథ నీరు రావడం లేదు. గ్రామంలో ఏర్పాటు చేసిన సోలార్ శక్తి పంపు పని చేయడం లేదు. మంచినీళ్లకు తెగ ఇబ్బంది అవుతుంది. బోర్లలో నీళ్ల తాగితే జబ్బులు వస్తున్నాయి. సెక్రటరీకి, సర్పంచ్ కి ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు. మా ఓట్లు కావాలి కానీ మాకు మంచి నీళ్ల పోసే దిక్కులేదు. ఉన్నతాధికారులు మా సమస్యలను పట్టించుకోవాలి

-నీటి ట్యాంకు పగిలిపోయింది : కొవ్వాసి ఉంగయ్య, ఎర్రంపాడు గ్రామ యువకుడు



మా గ్రామంలో ఉన్న రెండు సౌరశక్తి తాగునీటి పంపులు పాడైపోయాయి. అందులో ఒకటి మంచినీ ట్యాంకు పగిలిపోయింది. తాగునీటికి బాగా ఇబ్బంది అవుతుంది. కరెంటు పోయినప్పుడు తాగడానికి మంచినీళ్ల కూడా దొరకని పరిస్థితి ఏర్పడింది. అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు. ఉన్నతాధికారులు దృష్టి పెట్టి కొత్త ట్యాంకు బిగించాలి. కూలీ నాలి చేసుకొని బతికే మాకు తాగే మంచినీరు లేక చాలా ఇబ్బంది అవుతుంది. సెక్రెటరీ అసలు మా గ్రామంలోకి రానే రావడం లేదు. మా గ్రామ సమస్యలు పట్టించుకోవడం లేదు ఎన్నిసార్లు మేము వెళ్లి చెప్పిన చేద్దాం అనే, మాటే తప్ప గ్రామాల్లోకి వచ్చి మాకు కావాల్సిన వసతులు అందించడం లేదు పై అధికారులు మా గ్రామం పై దష్టి చారించి మా సమస్యలు తీర్చాలి.

- త్వరితిగతిన మరమ్మతులు చేపిస్తాం : వేముల రాము, మిషన్ భగీరథ ఏఈ

ఎర్రంపాడు ట్యాంక్ విషయం నవతెలంగాణ పాత్రికేయుడు ద్వారా తెలిసింది. ఆ పంచాయతీ సెక్రెటరీ ద్వారా ఆ సమస్యను త్వరితిగతిన పూర్తి చేపిస్తాను. ఇతర గ్రామాల్లో ఎక్కడైనా సోలార్ శక్తి ఆధారిత నీటి సరఫరా పంపులు మరమ్మతులు గురైనట్లయితే తొందరగా మరమ్మతులు చేపిస్తాను.

సంచలనాలకు మారుపేరు పినపాక

• మొదటి శాసనసభ్యులు రేగా కాంతారావు

నవతెలంగాణ-మణుగూరు

తెలంగాణ రాష్ట్రంలోనే పినపాక నియోజకవర్గం సంచలనాలకు మారుపేరుగా నిలిచింది. భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్, సింగరేణి బొగ్గు గనులు, హెవీ వాటర్ ప్లాంట్ సారపాక పేపర్ బోర్డ్ తదితర పరిశ్రమలతో పినపాక నియోజకవర్గం పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చెందింది. నియోజకవర్గం 2009లో ఆవిర్భవించింది. బూర్గంపాడు నియోజకవర్గ నుండి పినపాకకు నియోజకవర్గంగా మారింది. వేలేరుపాడు, కుక్కునూరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కలవగా ఇల్లందు నియోజకవర్గ నుండి గుండాల మండలం పినపాక నియోజకవర్గంలో చేరింది. పినపాక, మణుగూరు, బూర్గంపాడు, అశ్వాపురం, కరకగూడెం, ఆళ్లపల్లి, గుండాల ఏడు మండలాలతో పినపాక నియోజకవర్గం ఏర్పడింది. మొదటి శాసనసభ్యులుగా రేగా కాంతారావు 2009లో కాంగ్రెస్ పార్టీ నుండి 40028 ఓట్లతో గెలుపొందారు. బూర్గంపాడు మొదటి శాసనసభ్యులు కంగాల బుచ్చయ్య ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థిగా ఎన్నికయ్యారు. 1962 ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థిగా సీపీఐ నుండి బూర్గంపాడు కంగాల బుచ్చయ్యతో కమ్యూనిస్టుల విజయం వరంపర కొనసాగింది. నియోజకవర్గం ప్రస్థానం కంగాల బుచ్చయ్య నుండి 2004 పాయం




వెంకటేశ్వర్లు ఐదుసార్లు వామపక్ష అభ్యర్థులు గెలుపొందారు. భద్రాచలం పార్లమెంట్ నియోజక వర్గంలో భాగమైన బూర్గంపాడు శాసనసభ నియోజక వర్గం, భద్రాచలం ఎంపీలుగా రెండుసార్ల వామపక్ష అభ్యర్థులు ఎంపీలుగా గెలిచారు. సీపీఐ నుండి సోడే రామయ్య, సీపీఐ(ఎం) నుండి మీడియం బాబురావు గెలు పొందారు. ఎంపీగా మీడియం బాబురావు సారథ్యంలో ఉపాధి హామీ పథకం చట్టం, 2013 భూ సేకరణ చట్టం తదితర గిరిజన చట్టాలు రూపొందించబడ్డాయి. 1967లో కె.రామయ్య, 1972లో కొమరం రామయ్య 1983లో ఊకే అబ్బయ్య, 1985లో చందా లింగయ్య 1989-94లో కుంజా బిక్షం రెండుసార్లు విజయం సాధించారు. 1999లో తాటి వెంకటేశ్వర్లు, 2004లో



పాయం వెంకటేశ్వర్లు విజయం సాధించారు.

పినపాక ఆవిర్భావం నుంచి వారిద్దరే....

పినపాక నియోజకవర్గం నుంచి వరుసగా రేగా కాంతారావు, పాయం వెంకటేశ్వర్లు ఎమ్మెల్యేలుగా కొనసాగుతున్నారు. 2018 ఎన్నికల్లో సీపీఐ, తెలుగుదేశం, కాంగ్రెస్ పొత్తులో భాగంగా కాంగ్రెస్ అభ్యర్థిగా రేగా కాంతారావు విజయం సాధించారు. రేగాకు 72, 283 ఓట్లు సాధించారు సమీప బీఆర్ఎస్ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు 52,718 ఓట్లు సాధించారు. 50శాతం ఓట్లను రేగా కాంతారావు సాధించారు. 2014 సాధారణ ఎన్నికల్లో సీపీఐ(ఎం), వైయస్సార్ సీపీ పొత్తులతో పోటీ చేశారు. 42,475 సమీప అభ్యర్థి డాక్టర్ శంకర్ నాయక్, బీఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేశారు. 28,410 ఓట్లు సాధించారు. బీజేపీ, తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా చందా లింగయ్య దొర 28,195, సీపీఐ నుండి తోలెం రమేష్ 19,315 ఓట్లు సాధించారు. 2009లో సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి రేగా కాంతారావు గెలుపొందారు. నియోజకవర్గ ఆవిర్భావం నుండి ఇప్పటివరకు పాయం వెంకటేశ్వర్లు ఒక్కసారి రేగా కాంతారావు రెండుసార్లు గెలుపొందారు.



ఎన్నికలపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలి

• అదనపు కలెక్టర్ రాంబాబు

నవతెలంగాణ-పాల్వంచ

ఎన్నికల సంఘం నియమ నిబంధనలకు అనుగుణంగా ఎలాంటి వివాదాలకు తావు లేకుండా ఎన్నికలు పారదర్శకంగా, నిర్వాహనకు సమగ్ర అవగాహన కలిగి ఉండాలని అదరపు కలెక్టర్ రాంబాబు తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లో రిటర్నింగ్ అధికారులకు సహాయ రిటర్నింగ్ అధికారులకు నియోజకవర్గ పరిధిలోని మాస్టర్ ట్రైనర్లకు మండల విద్యాశాఖ అధికారులకు ఎన్నికల విధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నామినేషన్ సమయంలో తేదీ సమయం రన్నింగ్ సీరియల్ నంబర్ నమోదు చేయాలని చెప్పారు. నామినేషన్లు వేసి అభ్యర్థులకు అవగాహన కోసం డాక్యుమెంట్లు చెక్ లిస్ట్ ఇవ్వాలని చెప్పారు. నామినేషన్ వేసేందుకు 100 మీటర్లు దాటి అనుమతి లేదని, మూడు వాహనాలకు మాత్రమే అనుమతి ఉంటుందని చెప్పారు. విధులు కేటాయించిన సిబ్బంది రిటర్నింగ్ అధికారులు నిర్వహించి శిక్షణ తరగతులకు హాజరు కావాలన్నారు. అనంతరం మాస్టర్ ట్రైనర్లు సాయి కృష్ణ, కిరణ్ కుమార్, ఎన్నికల విధులపై పవర్ పాయింట్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో సీపీఓ శ్రీనివాసరావు, డీఆర్ఓ రవీంద్రనాథ్, కొత్తగూడెం భద్రాచలం రిటర్నింగ్ అధికారులు శిరీష, మంగీలాల్, అన్ని మండలాల తహసీల్దారులు, మండల విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

29, 30న ఏఐవైఎఫ్ రాష్ట్ర రెండవ మహాసభలు

నవతెలంగాణ-దమ్మపేట

29. 30న అఖిలభారత యువజన సమాఖ్య రెండవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ నాగుల్ మీరా, జిల్లా నాయకులు తంగేళ్ల ముడిశివకృష్ణ తెలిపారు. గురువారం వారు స్థానిక సీపీఐ కార్యాలయంలో గోడ పత్రికను విడుదల చేసి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ భృతి ఇవ్వటంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సుంకుపాక ధర్మ, లక్ష్మీనారాయణ, శివన్నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఎంవీటీసీలో 54వ వార్షిక రక్షణ పక్షోత్సవాలు

నవతెలంగాణ-ఇల్లందు

సింగరేణి ఏరియాలోని ఎంవీటీసీ నందు గురువారం 54వ వార్షిక రక్షణ పక్షోత్సవాలను కన్వీనర్ సుశాంతసహ భద్రత జెండాను ఎగరవేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు, ఉద్యోగులందరితో రక్షణ ప్రతిజ్ఞ చేయించారు. తదుపరి మోడల్ రూమ్, లైబ్రరీ, యోగా రూమ్, గ్యాస్ రూమ్, అండర్ గ్రౌండ్ గ్యాలరీస్, తరగతి గదులు, రికార్డ్స్ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం మల్లారపు మల్లయ్య, ఇతర కమిటీసభ్యులు ఎంవీఎస్ఎస్ ప్రసాద్, అడిషనల్ మేనేజర్ (పీపీ), రజా హుస్సైని, డీవైజీఎం (ఈఅండ్ఎం) ఎంవీటీసీ మేనేజర్ మహేష్, శ్యాం సన్ ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

జెకె ఓసీలో "నా భద్రత-నా కుటుంబ బాధ్యత

జెకె ఓసీలో 54వ వార్షిక భద్రత పక్షోత్సవాలను ప్రాజెక్ట్ ఆఫీసర్ బొల్లం వెంకటేశ్వర్లు భద్రత జెండాను వారి కార్యాలయ ఆవరణలో ఎగరవేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ పి.పూర్ణచందర్, సేఫ్టీ ఆఫీసర్ శివ ప్రసాద్, ప్రాజెక్టు ఇంజనీర్ ఎం.చిన్నయ్య, సీనియర్ పర్సనల్ అధికారి సుధాకర్, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. **టేకులపల్లి** కోయగూడెం ఉపరితల గని లోయ 54వ వార్షిక భద్రత పక్షోత్సవాలను ఎన్.వెంకటేశ్వరరావు, జీఎం(ఎడ్యుకేషన్) అండ్ కన్వీనర్ గురువారం ప్రారంభించినట్లు తెలిపారు. కన్వీనర్ భద్రత జెండాను గని ఆవరణంలో ఎగరవేసి ప్రారంభించారు. తదుపరి ఉద్యోగులచే గని రక్షణాధికారి రక్షణ ప్రతిజ్ఞ నిర్వహించారు. అనంతరం వార్షిక రక్షణ ఉత్సవాలను పురస్కరించుకొని నిర్వహించినటువంటి క్విజ్ పోటీలు విజేతలకు, ట్రేడ్ టెస్ట్ విజేతలకు, ఉత్తమ రక్షణ పై అవగాహన కలిగిన డిపార్ట్మెంటల్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్, ఏరియా జీఎం జాన్ ఆనంద్, ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహ్లాద్, ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



కారు... ప్రచార జోరు

నవతెలంగాణ-మణుగూరు

జనంతో మమేకం, పల్లెలు పట్టణాలలో పెరుగుతున్న మద్దతు బీఆర్ఎస్ వెంటే ఉంటామంటూ ప్రజల్లో కారు ప్రచార జోరు కొనసాగుతున్నది. గురువారం మీ కష్టాల్లో తోడుంటా మరోసారి అవకాశం ఇవ్వండి మరింత అభివృద్ధి చేస్తా అంటూ బీఆర్ఎస్ అభ్యర్థి రేగా కాంతారావు విస్తృతంగా ప్రచారం చేశారు. సమితి సింగారం పంచాయతీలో ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులతో కలిసి ఇంటింట ప్రచారం చేస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.

రైతు సంక్షేమమే బీఆర్ఎస్ సంక్షేమం : రేగా

రైతు సంక్షేమ బీఆర్ఎస్ సంక్షేమని విప్, ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణలో రైతులు సంతోషంగా ఉండడాన్ని జీర్ణించుకోలేక కాంగ్రెస్ అక్కసును వెళ్ళబుస్తుందన్నారు. రైతుబంధు ఇవ్వవద్దని కాంగ్రెస్ నాయకులు ఎన్నికల కమిషన్‌కి లేఖ రాశారన్నారు. రైతులు ఎవరూ అధైర్య పడవద్దని, రైతులకు బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ కోసం నరసింహారావు, బీఆర్ఎస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు బాబు, అప్పారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ నవీన్, పాల్గొన్నారు.

చేయూత ఫౌండేషన్ ఆర్థిక వితరణ

నవతెలంగాణ-మణుగూరు



చేయూత ఫౌండేషన్ ద్వారా ఆర్థిక వితరణ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. గురువారం పగిడేరు గ్రామ పంచాయతీలో శాంతినగర్ గ్రామంలో ఉన్న చిట్టిమల్ల వీరమ్మ కుమారుడు నరాలకు సంబంధించిన ఒక వింత వ్యాధితో తొమ్మిది సంవత్సరాలుగా బాధపడుతున్నాడు. ఈ వ్యాధితో కుమారుడు, కూతురు మరణించారు. ఈ విషయం తెలిసి చేయూత ఫౌండేషన్ తరపున రూ.2వేలు చిరు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఇది ఉడతా సహాయం మాత్రమే కానీ మా వంతుగా చేయూతని అందించాం. ఈ డొనేషన్ ఇవ్వడానికి సహకరించిన అందరికీ పేరు పేరున ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో చేయూత ఫౌండర్ మణి కిరణ్ ఉప సర్పంచ్ దామల్ల దయాకర్, కుంజా ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

అల్పాహారంతో విద్యార్థులకు ప్రయోజనం

• జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ ఎన్.సతీష్

నవతెలంగాణ-చండ్రుగొండ

విద్యార్థులకు అల్పాహారం కార్యక్రమంతో ఎంతో ప్రయోజనం కలుగుతుందని జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ యన్ సతీష్ అన్నారు. గురువారం దామరచర్ల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అల్పాహారం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. సక్రమంగా పౌష్టికాహారం అందటంతో పాటు, విద్యార్థుల హాజరుశాతం సైతం పెరుగుతుందని, తద్వారా విద్యాప్రమాణాలు సైతం మెరుగవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి సత్యనారాయణ, కాంప్లెక్స్ హెచ్ఎం క్రిష్ణకుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



'కాంగ్రెస్‌కు ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పాలి'

నవతెలంగాణ -టేకులపల్లి

అన్నదాతకు అండగా నిలుస్తు రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన రైతు బంధు నిధులను నిలిపివేయాలంటూ ఎన్నికల కమిషన్‌కు లేఖ రాసిన కాంగ్రెస్ పార్టీపై రైతులు మండిపడుతున్నారని జిల్లా గ్రంథాలయం చైర్మన్ దిండిగాల రాజేందర్, ఇల్లందు బొగ్గు గనుల బ్రాంచ్ ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్‌లు అన్నారు. గురువారం మండలంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ రైతుల కడుపు కొట్టాలని చూస్తున్న రైతులు గుర్తించారని, కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ రైతులకు, పేద ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు బొమ్మర్ల వరప్రసాద్, బోడ బాలు నాయక్, జప్పారావు, మౌలానా, చీమల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో శిశువు మృతి

నవతెలంగాణ-చండ్రుగొండ



మండల కేంద్రం చండ్రుగొండలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో శిశువు మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని తిప్పనపల్లి గ్రామానికి చెందిన సయ్యద్ ఫర్హాన నిండు గర్భిణి బుధవారం రాత్రి చండ్రుగొండ పీహెచ్సీకి వచ్చింది. గురువారం ఉదయం నొప్పులు ఎక్కువ కావడంతో సాధారణ కాన్పు అవుతుందని వైద్యసిబ్బంది భావించారు. ఈ క్రమంలో తలభాగం వరకు బయటకు వచ్చిన ఆడశిశువు ఆగిపోయింది. శిశువు చనిపోవడంతో కుటుంబసభ్యులు శిశువుతో పీహెచ్సీ ఎదుట ధర్నా నిర్వహించారు. డాక్టర్ తనుజతోపాటు సిబ్బంది బాధితులకు తమ తప్పు లేదని సర్దిచెప్పడంతో శాంతించిన బాధితులు ధర్నా విరమించారు.

సంక్షేమ పథకాలను కాదంటున్న కాంగ్రెస్‌ను ఓడించండి

బీఆర్ఎస్ పార్టీ

నవతెలంగాణ-చర్ల

నిరుపేదలకు అండగా ఉండే ప్రజా సంక్షేమ పథకాలను నిలిపివేయాలంటూ కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖ పంపిన కాంగ్రెస్ పార్టీని రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓడించాలని బీఆర్ఎస్ పార్టీ పిలుపునిచ్చింది. గురువారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు సోయం రాజారావు మాట్లాడారు. రైతుబంధు, దళితబంధు పథకాల్ని నిలిపివేయాలంటూ కేంద్ర ఎన్నికల సంఘానికి కాంగ్రెస్ లేఖ రాయడాన్ని ఖండిస్తున్నామని, రైతు వ్యతిరేక పార్టీ కాంగ్రెస్ పార్టీ రేపు జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని తెలంగాణ ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించి గుణపాఠం చెప్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పోలిన లంకరాజు, ప్రచార కార్యదర్శి చర్ల శ్రీనివాస్ రెడ్డి, అధికార ప్రతినిధి ఇరస వడ్ల రాము, చర్ల సర్పంచ్ కాపుల కృష్ణార్జున రావు, బీసీ సెల్ అధ్యక్షులు దొడ్డి సూరిబాబు, రైతు బంధు సమితి క్లస్టర్ తోటపల్లి మాధవరావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు తోటమల్ల వరప్రసాద్, యూత్ అధ్యక్షుడు కాకి అనిల్, మాజీ ఎంపీటీసీ అలం ఈశ్వర్ పాల్గొన్నారు.

భద్రాచలంలో సైకిల్ పయనం ఎటు...?

2014లో 1400 ఓట్ల తేడాతో ఓటమిపాలైన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి

- పట్టణంలో బలమైన ఓటు బ్యాంకు తోపాటు సొసైటీ చైర్మెన్ పదవి కలిగి ఉన్న టీడీపీ

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు భద్రాచలంలో అతిపెద్ద రాజకీయ పార్టీగా ఉన్నటువంటి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర విభజన అనంతరం ఆ పార్టీ క్యాడర్ అధిక శాతం బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్లిన నేపథ్యంలో బలహీన పడినప్పటికీ నియోజకవర్గ వ్యాప్తంగా ఒక బలమైన సామాజిక వర్గం ఇంకా పార్టీనే అంటిపెట్టుకొని ఉంది. ప్రధానంగా తెలుగుదేశం పార్టీకి పట్టణంలో బలమైన ఓటు బ్యాంకు కలిగిందని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇప్పటికే భద్రాచలం సొసైటీ చైర్మెన్‌గా తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థి అభినేని శ్రీనివాసరావు కొనసాగుతున్నారు. 2014 సంవత్సరంలో ఆ పార్టీ నుంచి పోటీ చేసిన కొమరం పనిశ్వరమ్మ 50వేల పైచిలుకు ఓట్లు సాధించి కేవలం 1400 ఓట్ల తేడాతోనే ఓటమిపాలై రెండోవ స్థానంలో నిలిచారు. భద్రాచలం పట్టణానికి జరిగిన పంచాయతీ ఎన్నికల్లో సైతం సర్పంచ్, ఉపసర్పంచులుగా ఆ పార్టీ బలపరిచిన అభ్యర్థులే గెలిచారు. తర్వాత కాలంలో మారిన రాజకీయ సమీకరణ నేపథ్యంలో తుమ్మల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మీనారాయణలు బీఆర్ఎస్‌లోకి వెళ్ళటంతో ఆ పార్టీ బలహీన పడినప్పటికీ 2018 ఎన్నికల్లో భద్రాచలం నియోజకవర్గంలో పొదెం వీరయ్య గెలుపులో తెలుగుదేశం పార్టీ కీలక పాత్ర పోషించింది. సంస్థాగతంగా భద్రాచల నియోజకవర్గంలో గెలుపు, ఓటములను శాసించే స్థాయిలో ఓట్లు ఉన్నట్టుగా ఆ పార్టీ నాయకత్వం అభిప్రాయపడుతున్నారు. ఇటీవల భద్రాచలం పర్యటనకు వచ్చిన నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ బాబు పర్యటన కూడా తెలుగు తమ్ముళ్ల శ్రేణులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. చంద్రబాబు నాయుడు అరెస్టుపై జరిగిన నిరసన కార్యక్రమాల్లో కూడా ఆ పార్టీ శ్రేణులు ఐక్యంగా నిరసన కార్యక్రమాలను విజయవంతం చేశారు. సార్వత్రిక ఎన్నికలకు మరో నెల మాత్రమే సమయం ఉండటంతో తెలుగుదేశం పార్టీ తీసుకునే నిర్ణయంపై ప్రధాన రాజకీయ పార్టీలు అభ్యర్థులలో ఆందోళన నెలకొంది. ప్రధానంగా తెలుగుదేశం పార్టీకి భద్రాచలం పట్టణంతో పాటు వెంకటాపురం, వాజేడులో బలమైన ఓటు బ్యాంక్ కలిగి ఉండటంతో రానున్న అసెంబ్లీ ఎన్నికలలో భద్రాచలం నియోజకవర్గం శాసనసభ ఎన్నికలలో గెలుపోవటములు పై ఆ పార్టీ తీసుకునే నిర్ణయ ప్రభావం స్పష్టంగా కనబడుతుందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఈ కారణం తోనే ఇటీవల చంద్రబాబు నాయుడు అరెస్టు పై కూడా ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులు బహిరంగంగానే బాబు అరెస్టును ఖండించి తెలుగుదేశం శ్రేణులు చేపట్టిన ఆందోళనకు సంఘీభావం తెలియజేశారు. ఇటీవల కాలంలో తుమ్మల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మీనారాయణలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోవటంతో పాటు ఆ పార్టీకి రాష్ట్ర అధ్యక్షులుగా ఉన్నటువంటి రేవంత్ రెడ్డి సైతం ఒకప్పుడు తెలుగుదేశం పార్టీలో అత్యంత ప్రాధాన్యత గల నాయకుడు అవ్వడంతో ఆ పార్టీ కాంగ్రెస్ వైపే ముగ్గు చూపుతుందని చర్చ జోరుగా వినపడుతుంది.

రాష్ట్ర పార్టీ నిర్ణయం మేరకే ఎన్నికల పొత్తులు



ఎన్నికల్లో వ్యూహాలు, ఎత్తుగడలు రాష్ట్ర పార్టీ నిర్ణయం మేరకే భద్రాచలంలో కూడా అమలు అవుతాయి. భద్రాచలం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి బలమైన ఓటు బ్యాంకు కలిగి ఉంది. రానున్న అసెంబ్లీ ఎన్నికలలో గెలుపోవటములను తెలుగుదేశం పార్టీ తీసుకుని నిర్ణయం పైన ఆధారపడి ఉంటుంది. రాష్ట్ర సంక్షేమంతో పాటు భద్రాచల నియోజకవర్గ పరిరక్షణ కోసం పార్టీ ఎన్నికల ఎత్తుగడలు తీసుకోబోతుంది.

నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలోనే నిర్మించిన కరకట్ట ఇప్పుడు భద్రాచలానికి శ్రీరామరక్షణగా నిలుస్తుంది. భద్రాచలం తెలుగుదేశం పార్టీ హయాంలోనే అభివృద్ధి జరిగింది.

టీడీపీ మహబూబాద్ పార్లమెంట్ నియోజవర్గ ఉపాధ్యక్షులు కొడాలి శ్రీనివాసన్

నిలిచాను....గెలుస్తాను

- పాండురంగపురాన్ని అభివృద్ధి చేశా
- రూ.12 కోట్లతో బ్రిడ్జిని నిర్మించి కష్టాలు తీర్చాను
- ప్రతి ఒక్కరు నా హృదయంలో ఉన్నారు
- న్యాయం జరగాలంటే బీఆర్ఎస్ రావాలి
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే వనమా



నవతెలంగాణ-పాల్వంచ

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సూచనల మేరకు ఈ వయసులో ఇష్టం లేకున్నా ఈసారి నువ్వే నిలబడాలంటూ కేసీఆర్ చెప్పడం వల్ల ఎన్నికల బరిలో నిలిచానని, గెలిచేది కూడా తానేనని నా నియోజకవర్గ ప్రజలు అండగా ఉండగా నాకెందుకు భయం అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే, కొత్తగూడెం నియోజకవర్గ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా నియోజక వర్గం పాల్వంచ మండలంలోని పాండురంగాపురం, ఎస్సీ కాలనీ, తండా, ఇల్లందులపాడు తండా, తవిసెల గూడెం, పాత సూరారం, సూరారంలలో విస్తృతంగా పర్యటించిన వనమా ఓటర్లను కలుసుకొని ఓట్లను అభ్యర్థించారు. తొలుత పాండురంగాపురం గంగమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారాన్ని సాగించారు. ప్రచారంలో భాగంగా వివిధ గ్రామాలకు వెళ్లిన వనమాకు మహిళలు, వృద్ధులు, విద్యార్థులు, చిన్నపిల్లలు పెద్ద ఎత్తున ఎదురెళ్లి హారతులు ఇచ్చి పూలు చల్లుతూ స్వాగతం పలికారు. అడుగడుగునా వనమాకు ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా వివిధ గ్రామాలలో జరిగిన సభల్లో ఆయన మాట్లాడారు. ఒకప్పుడు పాండురంగపురం, చుట్టుపక్కల గ్రామాలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండేవని 1989లో తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఈ గ్రామాలు అభివవృద్ధికి నోచుకున్నాయని అన్నారు. గతంలో రోడ్లు లేక కిన్నెరసాని వాగు పొంగి పొర్లు తే రాకపోకలతో ఈ గ్రామాల ప్రజలు నరకం అనుభవించే వారిని ప్రజల కోరిక మేరకు రు.12 కోట్లతో బ్రిడ్జిని నిర్మించి ఇక్కడి ప్రజల కష్టాలను తీర్చానన్నారు. చిన్న వ్యాధి వచ్చిన పాల్వంచ కొత్తగూడంలకు పరుగులు తీయాల్సిన పరిస్థితి లేకుండా గ్రామంలోనే ప్రభుత్వ వైద్యశాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. పూరి గుడిసెలుగా ఉన్న గ్రామాలకు పక్క ఇండ్లు మంజూరు చేయించి అభివృద్ధి చేశానన్నారు. అంతేకాకుండా రోడ్లు, డ్రైన్లు నిర్మించి కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలకు దీటుగా పాండురంగపురంతో పాటు ఇతర గ్రామాలను అభివృద్ధి చేశానన్నారు. రానున్న రోజుల్లో ఈ గ్రామాలను మరింత అభివృద్ధి చేస్తానని బీఆర్ఎస్ అభ్యర్థి అయిన తనను ఈ నియోజకవర్గంలో గెలిపించాలని కోరారు. తను గెలిచిన వెంటనే ప్రభుత్వ పథకాలను ప్రతి కుటుంబానికి అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్, బీజేపీలు గెలిస్తే బీఆర్ఎస్ పార్టీ పథకాలు ప్రజలకు దూరం అవుతాయని ఆ విషయాన్ని గ్రహించాలన్నారు. ఈ కార్యక్రమాల్లో వివిధ గ్రామాల ప్రజలు, ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఓట్లు లెక్కింపు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్



నవతెలంగాణ-పాల్వంచ

అనుబోస్ ఇంజినీరింగ్ కళాశాలల్లో జరుగనున్న శాసనసభ ఎన్నికలు ఓట్లు లెక్కింపు కేంద్రాన్ని, ఈవియం భద్రపరచుటకు స్ట్రాంగు రూము, ఓట్లు లెక్కింపు కేంద్రం ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక, ఎస్పీ వినీత్‌జీ కళాశాలలోని అన్ని గదులను పరిశీలించారు. వాహనాలు పార్కింగ్ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించారు. గత శాసనసభ ఎన్నికలు సందర్భంగా ఈ కళాశాలలో స్ట్రాంగు రూము ఏర్పాటుతో పాటు ఓట్లు లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేసి ఉన్నందున ఏర్పాట్లపై అధికారులను అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. నవంబర్ 30వ తేదీన పోలింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం జిల్లాలోని ఐదు నియోజకవర్గాల పరిధిలోని ఈవియంలు పటిష్ట భద్రతతో పాటు రిసెప్షన్ కేంద్రం ఏర్పాటు తదితర అంశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్అండ్‌బీ ఈ భీంలా, శ్రీనివాసరావు, కొత్తగూడెం రిటర్నింగ్ అధికారి శిరీష, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలను రాజకీయ పార్టీల మ్యానిఫెస్టోలో చేర్చాలి : సీఐటీయూ

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

కార్మికుల సమస్యలను రాజకీయ పార్టీల మ్యానిఫెస్టోలో చేర్చాలని సీఐటీయూ పట్టణ కన్వీనర్ మర్లపాటి రేణుక అన్నారు. గురువారం సీఐటీయూ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఏరియా హాస్పిటల్ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ కార్మికుల సమావేశం కృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రేణుక మాట్లాడారు. కనీస వేతన చట్టం రూ.26,000 అమలు చేయాలని, కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని స్కీం వర్కర్లకు ఉద్యోగ భద్రత పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ టౌన్ నాయకులు గుడిపల్లి లక్ష్మీకాంత్, పి.సంతోష్, హాస్పటల్ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి రమా, వెంకటరమణ, కుమారి, సెక్రటరీ గార్డ్స్ యూనియన్ నాయకులు నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ అమరవీరులను స్మరించుకోవాలి



నవతెలంగాణ-కొత్తగూడెం

దేశం కోసం తమ ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరులను స్మరించుకోవాలని అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయి మనోహర్ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా ఎస్పీ వినీత్.జి సూచనల మేరకు గురువారం జిల్లా వ్యాప్తంగా సబ్ డివిజన్ల వారీగా రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా కొత్తగూడెంలోని ఐఎంఏ ఫంక్షన్ హాల్‌లో కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయి మనోహర్ హాజరై శిబిరాన్ని ప్రాంభించారు. పోలీస్ అధికారులు సిబ్బందితో పాటు స్థానికులు, యువకులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయి మనోహర్ మాట్లాడారు. రక్తదానం చేయడం ద్వారా ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఎంతో మంది ప్రాణాలను కాపాడుకోవచ్చుని, రక్తదానం చేయడం ద్వారా ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా మన శరీరాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక కృత్ణతలు తెలిపారు. కొత్తగూడెం డీఎస్పి రెహమాన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ మెగా రక్తదాన శిబిరంలో సుమారుగా 120 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయబాబు, కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్, ఎస్బి సిఐ నాగరాజు, సిఐలు, సబ్ డివిజన్‌లోని ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

రక్తదానం మహాధానం : డీఎస్పీ

మణుగూరు పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివని డీఎస్పీ రాఘవేందర్ రావు అన్నారు. గురువారం పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా మణుగూరు పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గొని మాట్లాడారు. అమరులైన పోలీసులను స్మరించుకుంటూ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రక్తదానం చేసిన వారు ప్రాణదాతలతో సమానమన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ రమాకాంత్, ఎస్సై రాజేష్, వైద్యులు శశిధర్, మధుసూదన్ రావు, లయన్స్ క్లబ్ సభ్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన విద్యాలత



నవతెలంగాణ-ఇల్లందు

మండల పరిధిలోని సుభాష్ నగర్ హై స్కూల్ నందుగల అసెంబ్లీ పోలింగ్ కేంద్రాలను జిల్లా ముఖ్య కార్యనిర్వహణ అధికారి విద్యాలత గురువారం పరిశీలించారు. ఈ పోలింగ్ కేంద్రాలలో విద్యుత్, మంచినీటి సౌకర్యం, ర్యాంపులు, టాయిలెట్స్, పోలింగ్ నిర్వహణకు కావలసిన అన్ని వసతులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాలరాజు, హై స్కూల్ హెచ్ఎం ఉమా శంకర్, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం దేవదత్తం, పంచాయతీ కార్యదర్శి రజనీకాంత్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



దళితబంధు అమలుకు పోరాటానికైనా సిద్ధమే

- ఎంఎల్‌ఏ సండ్ర వెంకటవీరయ్య
- గ్రామాల్లో ఘనస్వాగతం

నవతెలంగాణ-కల్లూరు

దళిత బంధు అమలు కోసం పోరాటానికైనా సిద్ధమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్య అన్నారు. ఎన్నికల ముందు దళిత బంధు అందరికీ ఇస్తానని చెప్పి బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలపై సత్తుపల్లి శాసనసభ్యులు, బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్య స్పందించారు. గురువారం మండల పరిధిలోని తూర్పు, పడమర లోకా రాలు గ్రామాలు, పుల్లయ్య బంజర, కిష్టయ్య బంజర, హనుమ తండా, పాయపూర్, ముచ్చవరం, ఓబుల్‌రావు బంజర, యజ్ఞ నారాయణపురం గ్రామాల్లో ఆయన విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మహిళలు భారీగా హాజరై వెంకట వీరయ్యకు వీర తిలకం దిద్దుతూ హారతి పట్టారు. తూర్పులోకారం గ్రామంలో ఇంటింటికి కొబ్బరికాయ కొట్టి హారతి పెట్టి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన గ్రామాల్లో నిర్వహించిన సభల్లో మాట్లాడుతూ తమ ప్రభుత్వం దళిత బంధు అమలు చేస్తామని చెప్పి జీవో విడుదల చేసిందని, ఇది ఎన్నటికీ మోసం కాదని, దళితులకు ఆర్థిక సహకారం అందించాలని లక్ష్యంతోనే అమలు కోసం జీవో విడుదల చేసామని స్పష్టం చేశారు. కొత్త ప్రభుత్వ ఏర్పడిన తర్వాత జీవో అమలు కాకపోతే జీవో అమలు కోసం కోర్టుకైనా వెళ్ళటానికి కూడా సిద్ధమేనని, ఒకసారి ప్రభుత్వం జీవో ఇస్తే అమలు చేసి తీరుతుందని స్పష్టం చేశారు. బీఎస్ఆర్ పార్టీ విడుదల చేస్తున్న మేనిఫెస్టోలో ఉన్న అన్ని పథకాలు అమలు చేసి ప్రజలకు సేవలు అందిస్తామని తెలిపారు. నెల రోజులు కష్టపడి ప్రచారం చేసి గెలిపించండి.. ఐదు సంవత్సరాలు మీకు సేవ చేస్తానని, మీలో ఒకడిగా ఉంటానని ప్రజల్ని కార్యకర్తలను కోరారు. ప్రచారంలో జెడ్పీటీసీ కట్టా అజయ్‌కుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాలపు రామారావు, డిసిసిబి డైరెక్టర్ బోబోలు లక్ష్మణరావు, మాజీ సొసైటీ చైర్మన్ పెద్ద బోయిన మల్లేశ్వరరావు, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు ఎండీ ఇస్మాయిల్, సర్పంచులు కళ్యాణపు కొండలరావు, తడికమళ్ళ నాగేంద్రమ్మ, పెద్ద బోయిన కృష్ణకుమారి, గంగవరపు శ్రీనివాసరావు, మాన్సింగ్, రావి సూర్యనారాయణ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కందాళ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ -కూసుమంచి

మండలంలోని లాల్‌సింగ్ తండా గ్రామ సర్పంచ్ ధారావత్ వెంకట్, ఉప సర్పంచ్ భూక్యా నీరజ-వీరన్న, వార్డు మెంబర్లు ధారావత్ హచ్చా, గుగులోత్ వసంత-శ్రీను, సీపీఐ మాజీ మండల సహాయ కార్యదర్శి బాధావత్ నాగు, గ్రామ సీపీఐ పార్టీ కార్యదర్శి భూక్యా నర్సింహలతోపాటు మరో 40 కుటుంబాలు ఎంఎల్‌ఏ కందాళ ఉపేందర్‌రెడ్డి సమక్షంలో గురువారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కందాళ ఉపేందర్‌రెడ్డి గెలుపు ఖాయమని అన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు మ్యానిఫెస్టోలో చేర్చాలి

- ఆ పార్టీకే మా ఓట్లు
- బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముదాం శ్రీనివాసరావు



నవతెలంగాణ-ఖమ్మం

భవన నిర్మాణ కార్మికుల సమస్యలను మేనిఫెస్టోలో చేర్చిన రాజకీయపార్టీలకే తమ ఓట్లు వేస్తామని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ)జిల్లా ప్రధాన కార్యదర్శి ముదాం శ్రీనివాసరావు అన్నారు. గురువారం ఖమ్మం లోని ఎన్టీఆర్ సర్కిల్ అడ్డాలో భవన నిర్మాణ కార్మికుల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల ప్రధాన సమస్యలను వారి మేనిఫెస్టోలో పెట్టిన రాజకీయ పార్టీలకే నిర్మాణ కార్మికులు ఓట్లు వేయాలని పిలుపు నిచ్చారు. వెల్ఫేర్ బోర్డులో వేలకోట్ల నిధులు ఉన్నప్పటికీ కింద కార్మికులకు అందకుండా వాటిని దుర్వినియోగం చేస్తున్నారన్నారు. వేలాది క్లైములు పెండింగ్లో ఉన్నా పట్టించుకున్న పాపాన పోవట్లేదు అని, మోటార్ సైకిళ్లు అందజేస్తామని అసెంబ్లీలో ప్రకటించి సంవత్స రాలు కావస్తున్నా ఇంత వరకు ఇవ్వలేదని, అడ్డాలకు స్థలాలు, మరుగు దొడ్లు, మంచినీటి సౌకర్యం కల్పిం చాలని, ఎన్నో సంవత్సరాలుగా పోరాడుతున్నా ఏ రాజకీయ పార్టీ పట్టించుకోవడం లేదని, 60 సంవత్సరాలు నిండిన వృద్ధులకు బోర్డు ద్వారా పెన్షన్ ఇవ్వాలని, గృహ నిర్మాణ రుణాలు ఇవ్వాలని, కార్మికుల పిల్లలకు స్కాలర్షిప్ ఇవ్వాలని సీఐటీయూ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అనేక సంవత్స రాలుగా పోరాటాలు చేస్తున్నామని అయినా స్పందించని రాజకీయ పార్టీలు ఈసారైనా మ్యానిఫెస్టోలో ప్రకటించి నిజాయితీగా అమలు చేయాలని, అలా చేసే వారికే నిర్మాణ కార్మికులంతా ఓట్లు వేస్తారని తెలిపారు. సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షులు డోనోజు లక్ష్మయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ మేడికొండ నాగేశ్వరరావు, అమర బోయిన లింగయ్య, బెల్లంకొండ లింగయ్య, పోతం సీతారాములు, పోతం విశ్వనాథం, దోమల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అహంకార పాలనను పాతరేయాలి

- అభివృద్ధి ఖమ్మం కోసం కాంగ్రెస్ పార్టీని గెలిపించండి
- మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



నవతెలంగాణ-ఖమ్మం

అహంకార పాలనకు పాతరేసి... అభివృద్ధి ఖమ్మం కోసం కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గురువారం ఖమ్మంలోని 8వ డివిజన్ ఇంటింటికీ కాంగ్రెస్ కార్యక్రమాన్ని తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా నలభై ఏళ్ల రాజకీయ జీవితంలో ఇంత అరాచకం చూడలేదని, అధికారం అడ్డుపెట్టుకొని పోలీసులను ప్రైవేట్ సైన్యంగా మార్చారని తెలిపారు. బెదిరింపులు దౌర్జన్యంతో కాంగ్రెస్ నేతలను భయపెడుతున్నారని ఆరోపించారు. ఖమ్మంలో అరాచకపాలన తరమికొట్టడానికి కాంగ్రెస్ శ్రేణులు కదంతొక్కాలని పిలుపునిచ్చారు. దేశంలో మత విద్వేషాలు లేకుండా భారత్ జోడో యాత్రతో యావత్ దేశాన్ని ఐక్యం చేసిన రాహుల్ గాంధీ ఆహ్వానంతో కాంగ్రెస్‌లో చేరా అని అన్నారు. నియంత రాజకీయాలకు కాలం చెల్లిందన్నారు. కొంత మంది పోలీస్ అధికారులు పరిధి దాటి కాంగ్రెస్ నేతలను ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. నెల రోజులు తరువాత అధికారం లేని వారి కోసం అధికారులు తమ జీవితాలు నాశనం చేసుకోవద్దని, పోలీస్ అధికారులు తమ పద్దతి మార్చుకోకపోతే ప్రజా తిరుగుబాటు మీరు చూస్తారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నగర కమిటీ అధ్యక్షులు మహమ్మద్ జావిద్, సాదు రమేష్‌రెడ్డి, కమర్తపు మురళి, కొప్పెర ఉపేందర్, చావా నారాయణరావు, జంగం.భాస్కర్, పోట్ల వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఈవిఎం స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-ఖమ్మంరూరల్

ఖమ్మం, పాలేరు నియోజకవర్గాలకు సంబంధించి ఏర్పాటు చేసిన ఈవిఎం స్ట్రాంగ్ రూమ్‌లను జిల్లా కలెక్టర్ విపి.గౌతమ్, పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్.వారియర్‌తో కలిసి గురువారం పరిశీలించారు. శాసనసభ ఎన్నికల దృష్ట్యా ఇవిఎంల భద్రత, రిషిప్షన్ కేంద్ర ఏర్పాటుకు స్థానిక సెయింట్ జోసెఫ్ హైస్కూల్‌లో ఖమ్మం నియోజకవర్గ, ఖమ్మంరూరల్ మండలం పొన్నేకల్‌లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో పాలేరు నియోజకవర్గానికి చెందిన ఇవిఎంలు స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు చేశారు. ఇవిఎంల భద్రతకు గదులు, భద్రతకు చేపట్టిన చర్యల గురించి వారు పరిశీలించారు. బ్యారికెటింగ్, సిసి కెమెరాలు పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్ డోర్ సంతకాలు, సీళ్లను పరిశీలించారు. ఇవిఎం కమిషనింగ్ గదిని పరిశీలించారు. ఇవిఎంల కమిషనింగ్‌పై సూచనలు చేశారు. చుట్టూ తిరిగి పరిశీలించారు. భద్రత విషయమై సూచనలు చేశారు. లైటింగ్ విషయమై అడిగి తెలుసుకున్నారు. సిసి కెమెరాలు స్ట్రాంగ్ రూమ్ చుట్టూతా ఉండాలని, సీఆర్పీ బలగాలు స్ట్రాంగ్ రూమ్ చుట్టూ కాపలా ఉండాలని అన్నారు. 24 గంటల పటిష్ట నిఘా ఉండాలన్నారు. రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు స్ట్రాంగ్ రూమ్‌ను సందర్శిస్తూ ఉండాలన్నారు.



ఈ సందర్భంగా ఖమ్మం మునిసిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, అదనపు డిసిపి ప్రసాద్ రావు, ఎస్డీసి రాజేశ్వరి, ఎసిపిలు గణేష్, బస్వారెడ్డి, సారంగపాణి, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, తహసిల్దార్లు సిహెచ్.స్వామి, రామకృష్ణ, అధికారులు తదితరులు ఉన్నారు.

ఎన్నికల ప్రవర్తన నియావళిని పకడ్బందీగా అమలు

నవతెలంగాణ-ఖమ్మం

ఎన్నికల ప్రవర్తన నియావళిని పకడ్బందీగా అమలు చేయడంలో భాగంగా వివిధ మాధ్యమాల ద్వారా ప్రసారమయ్యే ప్రకటనలను నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రచారం కొరకు అవసరమయ్యే అనుమతులను జిల్లా మీడియా సర్టిఫికేషన్, మానిటరింగ్ కమిటి (ఎంసిఎంసి) జారీ చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్, ఎంసిఎంసి కమిటీ చైర్మన్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం నూతన కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా మీడియా సర్టిఫికేషన్, మానిటరింగ్ కమిటి సమావేశాన్ని జిల్లా ఎన్నికల అధికారి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమిటీ సభ్యులు నిరంతరం వివిధ వార్తాపత్రికలు, టెలివిజన్, ఇతర ప్రసార మాధ్యమాల ద్వారా ప్రసారమయ్యే చెల్లింపు వార్తలు, రాజకీయ ప్రకటనలను తనిఖీ చేయడంతో పాటు ప్రసారాలు, ప్రకటనలు వచ్చినట్లయితే ఎప్పటికప్పుడు వాటికి సంబంధించిన నివేదికలను రూపొందించి ఎన్నికల అధికారులకు సమర్పించాలన్నారు. ఎలక్ట్రానిక్ మీడియా, లోకల్ కేబుల్ ఛానల్‌లు, సోషల్ మీడియా, వాట్సప్ ఛానల్ ,ఈ పేపర్, ఇతర ప్రసార మాధ్యమాలలో రాజకీయ ప్రకటనలు మానిటరింగ్ చేయాలని, అనుమతి లేకుండా ప్రకటనలు ప్రసారం చేస్తే రిటర్నింగ్ అధికారికి తెలిపి నోటీస్ జారీ చేయాలని అన్నారు. మోడల్ కోడ్ ఉల్లంఘించేలా ప్రకటనలు, పోస్టలపై రిటర్నింగ్ అధికారి ద్వారా నోటీస్ జారీ చేసి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్, సభ్యులు జిల్లా పౌరసంబంధాల అధికారి ఎంఏ. గౌస్, జిల్లా సహకార శాఖ అధికారి విజయ కుమారి, అదనపు పౌర సంబంధాల అధికారి వల్లోజి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కావాలి కాంగ్రెస్...రావాలి కాంగ్రెస్

- కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మద్దినేని బేబీ స్వర్ణ కుమారి, పొంగులేటి ప్రసాద్‌రెడ్డి



నవతెలంగాణ -కూసుమంచి

రాష్ట్రంలో, దేశంలో కాంగ్రెస్ రావాలని ప్రజలు బలంగా కోరుకుంటున్నారని ఆ పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబీ స్వర్ణ కుమారి, పొంగులేటి ప్రసాద్ రెడ్డి తెలిపారు గురువారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ తొమ్మిది సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో ప్రజలు విసిగిపోయారన్నారు. 'గడపకు కాంగ్రెస్' ప్రచార కార్యక్రమంలో ప్రతి గ్రామంలో ఎన్నో ప్రధాన సమస్యలు తమ దృష్టికి వచ్చాయన్నారు. ప్రధానంగా ఇళ్లు, రేషన్ కార్డులు, పెన్షన్లు, రోడ్లు తదితర సమస్యలు గుర్తించామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అమలు చేసే ఆరు గ్యారెంటీల ద్వారా ఆ సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని హామీ ఇస్తున్నామని తెలిపారు. బీఆర్ఎస్ నేతల బెదిరింపులకు భయపడేది లేదన్నారు. భయభ్రాంతులకు గురి చేసే అధికార పార్టీ నాయకులను తిరగబడి తరిమి కొట్టేందుకు తమ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారన్నారు. డబ్బు రాజకీయాలు చేస్తుంది బీఆర్ఎస్ పార్టీనే అని, కాంగ్రెస్ కాదని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదికి పది తో పాటు తెలంగాణ రాష్ట్రంలో మెజార్టీ సీట్లు గెలిచి అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో నాయకులు చెన్నా మోహన్, గుగ్గిళ్ళ మోహన్, నెల్లూరి ఖాదర్ బాబు, సూర్యనారాయణరెడ్డి, పందిరి పద్మ సత్యనారాయణరెడ్డి, మాదాసు ఉపేందర్, యడవల్లి ముత్తయ్య, వడ్తియా సెట్రామ్ నాయక్, హాఫీజ్ ఉద్దీన్, జొన్నలగడ్డ రవికుమార్, దామోదర్ రెడ్డి, బజ్జూరి వెంకట్ రెడ్డి, పెండ్ర అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల రక్తదాన శిబిరానికి విశేష స్పందన

- స్వయంగా రక్తదానం చేసి సిబ్బందికి ఆదర్శంగా నిలిచిన ఏఎస్పీ

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

భద్రాచలం ఒకప్పటి పోలీసులు ప్రాణత్యాగాల ఫలితమే అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే) నిర్వహించడానికి కారణమని ఏఎస్పీ పరితోష్ పంకజ్ అన్నారు. ఫ్లాగ్ డేను పురస్కరించుకుని గురువారం భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ అధ్యక్షతన మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. ముఖ్యఅతిథిగా భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. భద్రాచలంలో విధులు నిర్వహించే పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి స్వయంగా భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ రక్తదానం చేసి సిబ్బందికి స్ఫూర్తిదాయకంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం పట్టణ వ్యాప్తంగా ఉన్న పోలీస్ స్టేషన్ నుండి పోలీస్ సిబ్బంది, ప్రజలు, ముఖ్యంగా భద్రాచలం పట్టణంలోని వివిధ వార్డులకు సంబంధించిన ప్రజలు, యువకులు, తదితరులు ఇలా 50 మందికి పైగా పాల్గొని రక్త శిబిరాన్ని విజయవంతం చేశారు. అదే విధంగా ఏరియా ఆసుపత్రి లో గల రక్తనిధి కేంద్రాన్ని ఆయన పరిశీలించి, ప్రజలకు ఎలా ఉపయోగపడుతాయి, ఎన్ని విధాలుగా రక్తాన్ని శుద్ధి చేస్తారు, తదితర అంశాలను ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.రామకృష్ణని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ ఈ రక్తదాన శిబిరం వల్ల భద్రాచలం నియోజకవర్గంతో ఉన్న తలసేమియా వ్యాధిగ్రస్తులతో పాటు మరి కొంత మంది రోగులకు రక్తం అవసరం ఉంటుంది కాబట్టి ఇలాంటి రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసిన సమయంలో ప్రజలు ముందుకు వచ్చి రక్తదానం చేయాలని, అలా చేయడం అందరికీ శుభ పరిణామం అని తెలిపారు. రక్తదానం చేసిన వారు ప్రాణదాతలతో సమానమని కొనియాడారు. ఈ రక్తదాన శిబిరాన్ని విజయవంతం



చేయడానికి ఎంతగానో సహకరించిన భద్రాచలం ఏరియా ఆసుపత్రి వైద్య సిబ్బందికి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ సీఐ నాగరాజు రెడ్డి, టౌన్ ఎస్ఐలు మధుప్రసాద్, పివీఎన్ రావు, సిబ్బంది, బ్లడ్ ఆర్గనైజేషన్స్ ప్రతినిధులు జిందా, కొప్పుల మురళి, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించిన జెడ్పీటీసీ

నవతెలంగాణ -బూర్గంపాడు

సారపాక మేజర్ పంచాయతీ గాంధీ నగర్‌లో బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల కార్యాలయాన్ని జెడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రతి ఒక్కరికీ వివరిస్తూ ప్రతి నాయకులు సైనికుల్లా పనిచేసే నవంబర్ 30న జరగబోయే అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీని అధిక మెజారిటీతో గెలిపించాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి, పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సారపాకలో ఇంటర్ స్టేట్ బోర్డర్ కో-ఆర్డినేషన్ సమావేశం



నవతెలంగాణ- బూర్గంపాడు

మండల పరిధిలోని సారపాక ఐటీసి పేపర్ బోర్డ్ ప్రాంగణంలోని మయూరి సమావేశ మందిరంలో రాబోయే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా కొత్తగూడెం జిల్లా ప్రోహిబిషన్, ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ఇంటర్ స్టేట్ బోర్డర్ కో-ఆర్డినేషన్ మీటింగ్ జిల్లా ఎక్సైజ్ అధికారి జానయ్య ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా అబ్కారీ డిప్యూటీ కమిషనర్ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్గఢ్ రాష్ట్రాల నుంచి తెలంగాణలోకి మద్యం, నాటుసారా, గంజాయి లాంటి మత్తు పదార్థాలు దిగుమతి కాకుండా చర్యలు తీసుకోవడానికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నట్లు ఆయన చెప్పారు. అదేవిధంగా తాత్కాలిక బోర్డర్ చెక్ పోస్టుల ఏర్పాటు, ఇప్పటికే ఉన్న చెక్ పోస్టులను బలోపేతం చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పొరుగు రాష్ట్రాల అధికారులతో కలిసి సరిహద్దు ప్రాంతాల్లో ఉమ్మడి దాడులు నిర్వహించి ఎక్సైజ్ నేరాలను అరికట్టేందుకు ప్రయత్నిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా అసిస్టెంట్ కమిషనర్ గణేష్, సుక్మా జిల్లా ఎక్సైజ్ అధికారి గజేందర్, కొత్తగూడెం జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ కరంచంద్, భద్రాచలం ఎస్.హెచ్.ఓ రహిమున్నిసా బేగం, పాల్వంచ ఎస్.హెచ్.ఓ గురునాథ్ రాథోడ్, జంగారెడ్డి గూడెం సబ్ ఎస్.హెచ్.ఓ శ్రీనివాసరావు, చింతూరు సబ్ ఎస్‌హెచ్ఓ వంశీకృష్ణ, కుంట ఎస్.హెచ్.ఓ సమర్థ్, కొత్తగూడెం డిప్యూటీ సీఐ నాగేశ్వరరావు, ఎస్ఐ గౌతమ్, చెక్ పోస్ట్ ఎస్ఐ రతన్ ప్రసాద్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) నాయకుల, కార్యకర్తలపై విరుచుకుపడ్డ కాంగ్రెస్ గూండాలు

- ఉప సర్పంచ్ తో సహా నలుగురికి తీవ్ర గాయాలు

కనకదుర్గమ్మ సాక్షిగా సిపిఎం నాయకులు ఇళ్లపై రాళ్ల వర్షం

- ఇంకా పలువురికి గాయాలు

- ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు

- పథకం ప్రకారమే దాడులు

- సంఘటన స్థలానికి హుటాహుటేనా చేరుకున్న ఎస్సై, సీఐ

నవతెలంగాణ - బోనకల్

కనకదుర్గమ్మ ఊరేగింపు సాక్షిగా సీపీఐ(ఎం) నాయకులు కాంగ్రెస్ గూండాలు గురువారం రాత్రి రాళ్ల వర్షం కురిపించారు. ఈ రాళ్ల వర్షంలో పలువురికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఎదురైనా సీపీఐ(ఎం) నాయకుల కార్యకర్తలపై కర్రలతో దాడులు చేశారు. కాంగ్రెస్ గుండాల దాడిలో గ్రామ ఉపసర్పంచ్ సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు కారంగుల చంద్రయ్య, సీపీఐ(ఎం) నాయకులు ఎర్రబోయిన నాగేశ్వరరావు, కారంగుల కోటేశ్వరరావు, షేక్ మదర్ తీవ్రంగా గాయపడ్డారు. మరి కొంతమంది గాయాల పాలయ్యారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని గోవిందాపురం ఎల్ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు కనకదుర్గమ్మ అమ్మవారి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ విగ్రహం ఊరేగింపు కార్యక్రమాన్ని గురువారం గ్రామ సర్పంచ్ ఉమ్మనేని బాబు అతని కుమారుడు ఉమ్మనేని రమేష్ కాంగ్రెస్ నాయకులు చేపట్టారు. ఈ ఊరేగింపులో



తీవ్రంగా గాయపడిన నాగేశ్వరరావు

గోవిందాపురం గ్రామంతో ఎటువంటి సంబంధం లేని ఇతర గ్రామాలకు చెందిన కొంతమంది రౌడీ మూకలను కాంగ్రెస్ గూండాలు రంగంలోకి దింపారు. ఊరేగింపు సిపిఎం నాయకుల బజారులకు వెళ్ళగానే ఒక్కసారిగా లక్ష్మీపురం సొసైటీ అధ్యక్షులు, సిపిఎం నాయకులు మాదినేని వీరభద్రరావు, ఎంపీటీసీ జొన్నలగడ్డ సునీత సిపిఎం నాయకులు వల్లం కొండ సురేష్, తమ్మారపు లక్ష్మణ్ తదితర నాయకుల ఇళ్లపై కాంగ్రెస్ గూండాలు ఉమ్మనేని రమేష్, ఉమ్మనేని బాబు నాయకత్వంలో రాళ్ల వర్షం కురిపించారు. భయంతో సిపిఎం నాయకులు ఇళ్ల నుంచి బయటకు వచ్చారు. ఇళ్ల నుంచి బయటకు వచ్చిన కారంగుల చంద్రయ్య, ఎర్రబోయిన నాగేశ్వరరావు, కారంగుల కోటేశ్వరరావు, షేక్ మదర్ మరికొందరు బయటికి వచ్చారు. వచ్చిన వారిని వచ్చినట్లు, దొరికిన వారిని దొరికినట్లు మూకుమ్మడిగా కర్రలతో దాడులకు పాల్పడ్డారు. దాదాపు అర్ధగంట పాటు గ్రామంలో ఏమి జరుగుతుందో అర్థం కాని అయోమయ, భయాందోళన పరిస్థితి నెలకొని ఉంది. కాంగ్రెస్ గుండాలు దాడులకు పాల్పడుతున్న విషయం ఒక్కసారిగా గ్రామంలో దావణంలా వ్యాపించడంతో సిపిఎం కి చెందిన నాయకులు, కార్యకర్తలు ఆత్మ రక్షణ



తీవ్రంగా గాయపడిన చంద్రయ్య, షేక్ మదర్

కోసం ఎదురు తిరగటంతో ఉమ్మనేని బాబు, ఉమ్మనేని రమేష్ మరి కొంతమంది కాంగ్రెస్ కిరాయి గుండాలు గోవిందాపురం ఎల్ నుంచి పారిపోయారు. ఆ వెంటనే సిపిఎం నాయకులు స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. ఎస్ఐ బొల్లెద్దు సాయికుమార్ మధిర సీఐ జానోట్ వసంత కుమార్ పోలీస్ సిబ్బందితో హుటాహుటీన గోవిందాపురం ఎల్ చేరుకున్నారు. పోలీసుల రాకతో కాంగ్రెస్ గుండాలు పరారయ్యారు. గాయపడిన క్షతగాత్రులను 108లో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎర్రబోయిన నాగేశ్వరరావు, కారంగుల చంద్రయ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. కాంగ్రెస్ గుండాల దాడితో గ్రామంలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొనడంతో ఏ సమయంలో ఏం జరుగుతుందోనని గ్రామస్తులు తీవ్ర భయాందోళన చెందుతున్నారు.

ఆళ్ళపల్లి యువత అభినందనీయం

ఎస్సై ఈ.రతీష్

నవతెలంగాణ-ఆళ్ళపల్లి

పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకుని ఇల్లందు పట్టణంలో డీఎస్పీ ఎస్.వి.రమణమూర్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి గురువారం ఆళ్ళపల్లి మండలం నుండి యువత అధిక సంఖ్యలో హాజరై, రక్త దానం చేశారని, వారు అభినందనీయులని స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్సై ఈ.రతీష్ కొనియాడారు. ఈ రక్తదాన శిబిరంలో డీఎస్పీతో పాటు తాను, కానిస్టేబుల్ వై.శ్రీనివాసరావు రక్తదానం చేశామన్నారు. రక్తదానం చేసిన వారు చిరస్థాయిగా ప్రాణ దాతలుగా నిలుస్తారని చెప్పారు. రక్తదానం చేసిన వారి ఆరోగ్యం ఎప్పుడూ చురుగ్గా ఉంటుందని సెలవిచ్చారు. రక్తదానం చేసిన వారికి మెమెంటోలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. రక్తదానం చేసిన స్థానిక యువత జి. ప్రశాంత్, జంపన్న, రాంబాబు, నవీన్, శ్రీకాంత్, రాజేష్, రాజశేఖర్, సిద్దుతో పాటు సంఘసంస్కర్త గుండెబోయిన రామకృష్ణ రక్తం ఇచ్చారు.

సంక్షేమ పథకాలను నిలిపివేయమనడం సరికాదు

జెడ్పీటీసీ సూదిరెడ్డి సులక్షణ

నవతెలంగాణ-అశ్వాపురం

టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సంక్షేమ పథకాలను నిలిపివేయాలని ఎలక్షన్ కమిషనర్‌కు ఫిర్యాదు చేయడం సరైనది కాదని జెడ్పిటిసి సూదిరెడ్డి సులక్షణ అన్నారు. గురువారం ఆమె విలేకరులతో మాట్లాడారు. నిరంతరం కొనసాగుతున్న రైతు బంధు, రుణమాఫీ వంటి పథకాలను నిలిపివేయాలనడం కాంగ్రెస్ పార్టీ ఓటమిని అంగీకరించడమేనని ఆమె అన్నారు. ప్రజలకు ఉపయోగపడే సంక్షేమ పథకాలను అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్న వారిని ప్రజలు గమనిస్తూనే ఉంటారన్నారు. ఇటువంటి అనాలోచిత పనులకు అడ్డుకట్ట వేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆమె తెలిపారు. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తప్పకుండా బుద్ధి చెబుతారన్నారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

- **ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలి**
- **కొత్తగూడెం డీఎస్పీ ఎస్.కె అబ్దుల్ రెహమాన్**

నవతెలంగాణ-చండ్రుగొండ

ఎన్నికల సమయంలో గ్రామాల్లో ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కొత్తగూడెం డీఎస్పీ ఎస్కే అబ్దుల్ రెహమాన్ అన్నారు. మండల పరిధిలోని రావికంపాడు గ్రామంలో ఎన్నికల నియమ నిబంధనలు గురించి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గ్రామస్తులందరికీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నియమావళి కోడు అమల్లో ఉన్నందున అన్ని గ్రామాల్లో 144 సెక్షన్ అమల్లో ఉందన్నారు. గ్రామాల్లో ఎట్టి పరిస్థితుల్లో కూడా రాజకీయ సమావేశాలు, ర్యాలీలు, నిర్వహించుకోవాలంటే తప్పనిసరిగా ఎన్నికల అధికారి నుంచి అనుమతులు తీసుకోవాలన్నారు. అలాగే సోషల్ మీడియాలో కూడా వ్యక్తిగతంగా ఒకరిని దూషించిన, అవమానపరిచే విధంగా పోస్ట్ పెట్టిన అట్టి వారిపై కూడా కేసులు నమోదు చేస్తామన్నారు. గ్రామాల్లో ఎవరైనా వ్యక్తిగతంగా దూషణలకు దిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. అలా కాదని చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకొని గ్రామాల్లో ఘర్షణలకు పాల్పడితే అలాంటి వారిని ఎట్టి పరిస్థితుల్లో కూడా ఉపేక్షించేది లేదన్నారు. అవసరమైతే వారిపై బైండోవర్ కేసులు నమోదు చేసి జైలుకు తరలిస్తామన్నారు. ఎన్నికలు శాంతియుత వాతావరణంలో జరిగేలా గ్రామస్తులందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్ స్పెక్టర్ మాచినేని రవి, పోలీస్ సిబ్బంది, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

ఉత్సాహంగా అమ్మవారి శోభాయాత్ర

ఆకట్టుకున్న డోలు, కోయలు డప్పు నృత్యాలు, వేషధారణలు



నవతెలంగాణ-భద్రాచలం రూరల్

పట్టణంలోని ఇండస్ట్రియల్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ముగియడంతో అమ్మవారి శోభాయాత్ర అంగరంగ వైభవంగా జరిగింది. ఈ శోభాయాత్రలో డోలు కోయలు డప్పు నృత్యాలతో పాటు వివిధ రకాల వేషధారణ పలువురిని ఆకట్టుకుంది. ప్రత్యేకంగా కాంతారావు వేషధారణతో పాటు భేతాళ వేషధారణను చూసేందుకు పెద్ద సంఖ్యలో ప్రజల తరలివచ్చారు. శోభాయాత్రకి ఇండస్ట్రియల్ ఏరియాలో పనిచేస్తువంటి కార్మికులందరూ హాజరు కాగా పట్టణ వ్యాప్తంగా ఉన్నటువంటి యువతీ యువకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఇండస్ట్రియల్ ఏరియా నుండి ప్రారంభమైన శోభాయాత్ర పట్టణ పురవీధుల్లో గుండా బ్రిడ్జి సెంటర్లో ఉన్నటువంటి అయ్యప్ప స్వామి గుడి వరకు కొనసాగింది. ఈ శోభాయాత్రలో ఉత్సవ కమిటీ నిర్వాహకులు ముందుండి నడిపించారు.